AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

epaper.aakshitha.com
మంగళవారం 24, జూన్ 2025 | సంపుటి : 15 | సంచిక : 233 | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00 | Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra | చీఫ్ ఎడిటర్ : యం.దాస్

akshithanews    akshithatelugudaily

AKNR'S Technologies
Software Training with Placement
9493408587
#109 1st Floor, Annapurna Block, Adithya Enclave, Ameerpet, Hyderabad.
E-mail: aknrstek2021@gmail.com
Data Science/AI | Agents-AI | Service Now
Data analytics/Ai | Agentic-AI | SAP FI/CO
Gen-AI | SQL DBA / Power Bi | Devops, AWS, Azure

# బోనాల సందడి

## సిఎంను కలిసి పత్రిక అందించిన మంత్రులు

### 25 నుంచి 29 వరకు ట్యాంక్‌బండ్‌పై చేతివృత్తుల ప్రదర్శన

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శ్రీ ఉజ్జయిని మహంకాళి బోనాల ఉత్సవాల ఆహ్వానం అందింది. ఆషాడంలో ఉజ్జయిని మహాకాళి బోనాలకు ప్రత్యేక స్థానం ఉంది. ఈ నెల 25 నుంచి ఆషాడంతో బోనాల సందడి నెలకొన నుంది. అయితే తొలి ఆదివారం గోల్కొండ బోనాలతో సందడి నెలకొం టుంది. తరవాత ఉజ్జయిని మహాకాళి బోనాలు, తరవాత లాల్‌దర్వాజ బోనాలు జరుగనున్నాయి. ఈ క్రమంలో ఉజ్జయిన మహంకాళి బోనాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు సిఎం రేవంత్ రెడ్డికి అందచేశారు.





8

## రైతు భరోసా
# ఊరూరా సంబరాలు

- ఇచ్చిన హామీ మేరకు ఎకరాకు 12వేల నిధుల విడుదల
- నేడు మండలాల్లో రైతుభరోసా సంబరాలు
- డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క వెల్లడి



వార్త 2లో

## అవినీతిమయం...
# బిఆర్ఎస్

రప్పారప్పా ఆ పార్టీ నేతలను జైలులో వేయాలి

హరీష్ రావు తప్ప మరెవ్వరూ ఆ పార్టీ నుంచి గెలవరు

28న నిజామాబాద్‌కు హోంమంత్రి అమిత్ షా రాక

నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్ వెల్లడి



వార్త 2లో


# కాళేశ్వరంలో అవినీతి ముమ్మాటికీ నిజం

### గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ విమర్శలు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :



కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై కేంద్రమంత్రి బండి సంజయ్ ఆధారాలతో సహా బయటపెట్టగానే భారాస నాయకులు అవాకులు చవాకులు పేలుతున్నారని భాజపా ఎమ్మెల్యే రాజాసింగ్ మండిపడ్డారు. బండి సంజయ్‌పై భారాస నేతలు చేసిన వ్యాఖ్యల్ని ఖండిస్తున్నట్లు చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు ముమ్మాటికి అవినీతి ప్రాజెక్టేనని వ్యాఖ్యానించారు. 'కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో మాది.. మా పార్టీది ఒకే అభిప్రాయం. ఈ ప్రాజెక్టుపై ప్రధాని మోదీ, అమిత్ షా, జేపీ నడ్డా చెప్పిన మాటలకే మేమూ కట్టుబడి ఉంటాం అన్నారు. భారాస నేతల వైఖరి చూస్తుంటే 'ఉల్టా చోర్ కొత్వాల్ డా ంటే' అన్నట్లుగా ఉంది. ప్రధాని మోదీ చెప్పినట్లు భారాస కాళేశ్వరం ప్రాజెక్టును ఏటీఎంలా వాడుకుంది. ఇది వాస్తవం కాదా అని ప్రశ్నించారు.



# స్థానిక ఎన్నికలపై హైకోర్టులో విచారణ

ఎన్నికల నిర్వహణకు 60 రోజుల సమయం కావాలన్న ఇసి

2



## ఫోన్ ట్యాపింగ్ వివాదంలో మరో కీలక పరిణామం

మాజీ సిఎస్ శాంతి కుమారి తదితరుల విచారణ

వార్త 2లో

# బిజెపి ఎంపి రఘునందన్ రావుకు బెదిరింపులు

చంపేస్తామంటూ మావోల పేరుతో కాల్
ఎంపి ఫిర్యాదుతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు



2

2



## పేదల ఇళ్లపై, పోడు భూములపై బుల్డోజర్ దాడులు

కేటీఆర్ తీవ్ర విమర్శలు

## ప్రజలను మోసం చేయడంలో
# కాంగ్రెస్ ముందంజ

గొల్ల కుర్మలను కూడా మోసానికి గురి చేస్తే ఎలా

మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

2



తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ హామీలను తుంగలో తొక్కిందని కాంగ్రెస్ పాలనపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీష్ రావు తీవ్రంగా విరుచుకుపడ్డారు.



# నేడు రైతు భరోసా విజయోత్సవ సభ

సచివాలయం రాజీవ్ విగ్రహం వద్ద నిర్వహణ

ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి తుమ్మల

2

# అవినీతిమయం... బిఆర్ఎస్

## రప్పారప్పా ఆ పార్టీ నేతలను జైలులో వేయాలి

## హరీష్ రావు తప్ప మరెవ్వరూ ఆ పార్టీ నుంచి గెలవరు

## 28న నిజామాబాద్‌కు హోంమంత్రి అమిత్ షా రాక

## నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్ వెల్లడి

**నిజామాబాద్, అక్షిత ప్రతినిధి :**

బిఆర్ఎస్ అవినీతిలో కూరుకుపోయిన పార్టీ అని బిజెపి ఎంపి ధర్మపురి అర్వింద్ మండిపడ్డారు. బిఆర్ఎస్ నేతలను రప్పా,రప్పా జైలులో వేయాలని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సిఎం రేవంత్ రెడ్డి ఉదయం బిఆర్ఎస్ ను బెదిరించి సాయంత్రం మిలాఖత్ అవ్వొద్దని సూచించారు. ములాఖత్ అయితే కాంగ్రెస్ కు పుట్టగతులు ఉండవని జోస్యం చెప్పారు. వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్‌లో మాజీ మంత్రి హరీష్ రావు తప్ప, ఎవరూ గెలవరు అని చెప్పారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ కు ఓటమి తప్పదు అని హెచ్చరించారు. ఈ నెల 29న జిల్లాలో అమిత్ షా పర్యటన చేయనున్నారని ఎంపి అర్వింద్ పేర్కొన్నారు. ఇక్కడి పసుపుబోర్డు కేంద్ర కార్యాలయాన్ని ఆయన ప్రారంభిస్తారని అన్నారు. సోమవారం నిజామాబాద్‌లో ఎంపీ ధర్మపురి అరవింద్ విలేకర్లతో మాట్లాడుతూ.. జూన్ 29వ తేదీన నిజామాబాద్ జిల్లాలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా పర్యటించనున్నారని తెలిపారు. పసుపు బోర్డు కార్యాలయాన్ని ఆయన ప్రారంభించనున్నారని చెప్పారు. నిజామాబాద్ వేదికగా పసుపు బోర్డు ఏర్పాటుతో రైతులకు కొత్త శకం ప్రారంభమైందన్నారు. అలాగే దివంగత నేత డి. శ్రీనివాస్ విగ్రహావిష్కరణ చేయనున్నట్లు వివరించారు. అనంతరం స్థానిక పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో రైతు సమ్మేళనం పేరిట కార్యక్రమం నిర్వహిస్తామని ఎంపీ అరవింద్ పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో ఈ రెండు పార్టీలు కలిసి బీజేపీపై దుష్ప్రచారం చేస్తున్నాయని ధ్వజమెత్తారు. కేసీఆర్ కుటుంబానికి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రక్షణ కవచంగా మారిందని ఆరోపించారు. 'కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు రూపాయి నాణేనికి రెండు ముఖాల్లా ఉన్నాయి. కేసీఆర్ అవినీతిపై స్పష్టమైన ఆధారాలు ఉన్నప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తిగా అవినీతితో నిండి ఉందని, రూ. 38 వేల కోట్ల ప్రాజెక్టును రూ. 1.2 లక్షల కోట్లకు పెంచడం ద్వారా కేసీఆర్ భారీ మోసం చేశారని పేర్కొన్నారు. దీనివల్ల అధికారులు, రాజకీయ నాయకులు వందల కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. అయినా కేసీఆర్ కుటుంబాన్ని అరెస్ట్ చేయకుండా, కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా పట్టించుకోవడం లేదన్నారు. ఇకపోతే, కేసీఆర్ తనను తాను ఇంజినీర్, డాక్టర్ అంటూ ప్రాజెక్టును సమర్థించుకున్నా, విచారణకు వచ్చినప్పుడు కేబినెట్‌లో చర్చించి తీసుకున్న నిర్ణయం అని తప్పించుకోవడం చూస్తే బతకడానికి ప్రయత్నిస్తున్నట్టు అనిపిస్తుందని ఎద్దేవా చేశారు. 'రాహుల్ గాంధీ గతంలో కాళేశ్వరం పై సీబీఐ విచారణ డిమాండ్ చేశారు. ఇప్పుడు మాత్రం ఆ విషయాన్ని మర్చిపోయారు. ప్రజలు కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలు అర్థం చేసుకుని, బీజేపీకి అధికారం అప్పగించేందుకు సిద్ధమవుతున్నారని ధర్మపురి అర్వింద్ అన్నారు.

# స్థానిక ఎన్నికలపై హైకోర్టులో విచారణ

## ఎన్నికల నిర్వహణకు 60రోజుల సమయం కావాలన్న ఇసి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఎన్నికలు నిర్వహించడానికి మరో 60 రోజులు సమయం కావాలని ఎలక్షన్ కమిషన్ హైకోర్టును కోరింది. స్థానిక సంస్థల ఎన్నికల పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు సోమవారం విచారణ చేసింది. ఆరు నెలల తర్వాత స్థానిక సంస్థల ఎన్నికల కేసు విచారణకు వచ్చింది. ఈ సందర్భంగా ప్రభుత్వం తరఫున న్యాయవాదులు తమ వాదనలను కోర్టుకు వివరించారు. ఎన్ని రోజుల్లో ప్రభుత్వం ఈ ఎన్నికలు నిర్వహిస్తుందో చెప్పాలని హైకోర్టు పిటిషనర్లను ప్రశ్నించింది. గత ఫిబ్రవరిలోనే ఎన్నికలు నిర్వహిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది.. ఎందుకు ఎన్నికలు నిర్వహించలేదని న్యాయస్థానం నిలదీసింది. తెలంగాణ రాష్ట్రంలో కులగణన సర్వే పూర్తి అవ్వలేదని కొంత సమయం కావాలని కోర్టుని ప్రభుత్వం కోరింది. ఎన్నికలు నిర్వహించడానికి మరో 60 రోజులు సమయం కావాలని ఎలక్షన్ కమిషన్ అడిగింది. ఎన్నికలను పెట్టాలని లేదా పాత సర్పంచ్‌లనే కొనసాగించాలని పిటీషనర్లు వాదనలు వినిపించారు. ఆరు నెలల్లో ఎన్నికలు పూర్తి చేయాలని నిబంధన ఉందని.. కానీ ప్రభుత్వం ఈ ఎన్నికలు నిర్వహించలేదని పిటీషనర్లు వాదనలు వినిపించారు. కాగా 2024 ఫిబ్రవరి 1వ తేదీన తెలంగాణ సర్పంచ్‌ల పదవీకాలం ముగిసింది. స్థానిక సంస్థల ఎన్నికలపై తెలంగాణ హైకోర్టు తీర్పు రిజర్వ్ చేసింది. పిటిషనర్లు, ప్రభుత్వం, రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ వాదనలు విన్న తర్వాత న్యాయస్థానం ఈ తీర్పు ఇచ్చింది. ఎన్నికలు నిర్వహణకు సమయం కావాలని ప్రభుత్వం కోరడంతో తెలంగాణ హైకోర్టు తీర్పు రిజర్వ్ చేసింది.

# నేడు రైతు భరోసా విజయోత్సవ సభ

## సచివాలయం రాజీవ్ విగ్రహం వద్ద నిర్వహణ

## ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి తుమ్మల

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

రైతు భరోసా విజయోత్సవ సభ ను మంగళవారం నాడు సచివాలయం ఎదురుగా గల రాజీవ్ గాంధీ విగ్రహ ఆవరణలో నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, సహకార,మార్కెటింగ్ జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రైతు భరోసా విజయోత్సవం సభ నేపథ్యంలో చేపట్టబోయే ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వివిధ శాఖల అధికారులతో కలిసి మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రితో పాటు సహచర మంత్రులు పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో రైతాంగానికి ప్రభుత్వం అండ నిలుస్తుందని, తెలంగాణ రైతులను రాజులుగా చూడాలన్నదే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని అన్నారు. రైతుల వ్యవసాయ పనులకు తొలకరికి ముందుగానే రైతు భరోసాను తొమ్మిది రోజులలో రూ. 9 వేల కోట్ల రూపాయలు రైతు ఖాతాలో జమ చేయడం జరిగిందని స్పష్టం చేశారు. రైతుల సంతోషాలు పంచుకోవడం కోసం రైతు నేస్తం వేదిక ద్వారా మంగళవారం సెక్రటేరియట్ ముందుగల రాజీవ్ విగ్రహం ప్రాంగణంలో విజయోత్సవ సభ నిర్వహించనున్నట్లు, దేశంలో ఎప్పుడు ప్రధాని మన్మోహన్ సింగ్ గారి ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా రైతులకు రూ. 70 వేల కోట్లు రుణమాఫీ జరిగితే తెలంగాణలో ఇప్పుడు 25 లక్షల మంది రైతులకు రుణమాఫీ కింద రూ. 21 వేల కోట్లు చెల్లించటం జరిగిందని అన్నారు. ఇట్టి కార్యక్రమానికి అన్ని జిల్లాల నుండి రైతు భరోసా పొందిన లబ్ధిదారులు పాల్గొననున్నారని , కార్యక్రమం ఏర్పాట్లు ఎక్కడ కూడా లోపాలు లేకుండా, రైతులు ఇబ్బంది పడకుండా ఏర్పాట్లు పక్కాగా ఉండాలని మంత్రి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. విద్యుత్, త్రాగునీరు, షామియానాలు, సీటింగ్ కెపాసిటీ, ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్ తదితర అంశాలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తో అధికారులకు కలిసి దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి రఘునందన్ రావు, ప్రిన్సిపల్ సెక్రెటరీ అహ్మద్ నదీమ్, హైదరాబాద్ కమిషనర్ పోలీస్ సివి ఆనంద్, అడిషనల్ డీజీ లా అండ్ ఆర్డర్ ఎంఎం భగవత్, ట్రాన్స్‌కో శాఖ కమిషనర్ సురేందర్ మోహన్, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్, ఐ అండ్ పి ఆర్ కమిషనర్ సిహెచ్ ప్రియాంక, ఉద్యాన శాఖ కమిషనర్ యాస్మిన్ భాషా, ఆర్‌అండ్‌బి ఎండి ముషారఫ్ అలీ, వ్యవసాయ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



# రైతు భరోసా ఊరూరా సంబరాలు

## ఇచ్చిన హామీ మేరకు ఎకరాకు 12వేల నిధుల విడుదల

## నేడు మండలాల్లో రైతుభరోసా సంబరాలు

## డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క వెల్లడి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

రాష్ట్రవ్యాప్తంగా 9 రోజుల్లో రూ. కోట్లలో రైతు భరోసా నిధులు విడుదల చేసినట్లు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. ఇప్పటి వరకు కోటి 49లక్షల 39వేల 111 ఎకరాలకు రైతు భరోసా అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని తెలిపారు. ఎకరాకు రూ. 12వేల చొప్పున అన్ని వ్యవసాయ భూములకు అందించినట్లు తెలిపారు. గాంధీభవన్‌లో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన జై బాపు, జైభీమ్, జై సంవిధాన్ కో ఆర్డినేటర్ల సమావేశంలో భట్టి విక్రమార్క పాల్గొని మాట్లాడారు. రైతు భరోసా కింద నిధులను రైతుల ఖాతాల్లో ఈ నెల 16 నుంచి జమ చేస్తున్నామని.. ఇది జూన్ 24తో పూర్తవుతుందని భట్టి వివరించారు. ఈ సందర్భంగా మంగళవారం సాయంత్రం 4 గంటలకు అన్ని మండల కేంద్రాల్లో రైతు భరోసా సంబరాలు పెద్ద ఎత్తున చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో ఏఐసీసీ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్, సీడబ్ల్యూసీ సభ్యులు వంశీచంద్‌రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథం, రాష్ట్ర గ్రంథాలయ ఛైర్మన్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని ఏఐసీసీ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ తెలిపారు. సోమవారం గాంధీభవన్‌లో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన జై బాపు, జైభీమ్, జై సంవిధాన్ కో ఆర్డినేటర్ల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. 'రాజ్యాంగ పరిరక్షణకు జై బాధ్యత నాయకులపై ఉంది. సీనియర్లు, జూనియర్లు సమన్వయంతో కలిసి పనిచేయాలని సూచించారు.

# ఫోన్ ట్యాపింగ్ వివాదంలో మరో కీలక పరిణామం

## మాజీ సిఎస్ శాంతి కుమారి తదితరుల విచారణ

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఫోన్ ట్యాపింగ్ వివాదంలో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. తాజాగా ఈ కేసులో స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, జీఏడీ ప్రిన్సిపల్ సెక్రటరీ (పొలిటికల్) రఘునందన్ రావులను విచారణకు పిలిచి వారి స్టేట్‌మెంట్లను నమోదు చేసింది. ఇండియన్ టెలిగ్రాఫ్ యాక్ట్ 1885, సెక్షన్ 5(2) ప్రకారం, ఫోన్ ట్యాపింగ్ చేయాలంటే రాష్ట్ర హోంశాఖ కార్యదర్శి లేదా డీజీపీ అనుమతితో పాటు, డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్ అనుమతి తప్పనిసరి. ట్యాపింగ్ చేయాల్సిన నెంబర్ల జాబితాను రివ్యూ కమిటీ పరిశీలించి, అనుమతిని కేంద్రానికి పంపిస్తుంది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో, ప్రభాకర్ రావు నేతృత్వంలోని బృందం సుమారు 618 ఫోన్ నెంబర్లను ట్యాపింగ్ కోసం రివ్యూ కమిటీకి సమర్పించింది. అప్పట్లో సీఎస్‌గా ఉన్న శాంతి కుమారి ఆ లిస్ట్ పంపి ట్యాపింగ్ అనుమతులు తీసుకున్నట్లు సిట్ దర్యాప్తులో తేలింది. ఇప్పటికే అదే కేసులో అప్పటి హోంశాఖ కార్యదర్శి, ప్రస్తుత డీజీపీ జితేందర్,ఇంటెలిజెన్స్ చీఫ్ అనిల్ కుమార్‌లకు ప్రశ్నలతో కూడిన నోటీసులు జారీ చేయగా, తాజాగా శాంతి కుమారి, రఘునందన్ రావులను స్వయంగా విచారించి స్టేట్‌మెంట్ రికార్డు చేశారు. కేసు మరింత లోతుగా సాగుతున్న దశలో, ఈ రెండు స్టేట్‌మెంట్లు కీలకంగా మారనున్నాయని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. సాధారణ ఎన్నికల సమయంలో కామారెడ్డిలో రేవంత్ రెడ్డి పోటీలో ఉన్న సమయంలో ట్యాపింగ్ జరిగినట్లు సిట్ బృందం గుర్తించింది. సీఎం రేవంత్ రెడ్డితో పాటు ఆయన తమ్ముడు కొండల్ రెడ్డి, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సింగి రెడ్డి హరివర్ధన్ రెడ్డి ఫోన్స్ ట్యాప్ అయినట్లు దర్యాప్తు బృందం గుర్తించింది. వరంగల్ జిల్లా కాంగ్రెస్ నేత బిళ్ళ సుధీర్ రెడ్డి, మేడ్చల్ డీసీసీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి వాంగ్మూలం నమోదు చేసింది. గత బీఆర్ఎస్ హయాంలో ప్రతిపక్ష పార్టీలు, ప్రజా సంఘాల నేతలు సహా జడ్జీల ఫోన్లను కూడా ట్యాప్ చేశారు. ప్రధానంగా ప్రతిపక్ష నేతలు, సొంత పార్టీలోని అనుమానిత ఎమ్మెల్యేలు, వ్యాపార ప్రముఖులపై నిఘా పెట్టారు. స్థానిక బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మంత్రులు అందించిన ఫోన్ నెంబర్లను మాజీ డీఎస్పీ ప్రణీత్ రావు ఆధ్వర్యంలోని ఎస్ఐబీ టీమ్ ట్యాపింగ్ చేసేది. సంబంధిత వ్యక్తుల వ్యక్తిగత, కుటుంబ, అనుచరుల వివరాలు, వ్యాపార లావాదేవీలను సేకరించేది. ఇలా ప్రభుత్వ పెద్దలు సూచించిన పొలిటికల్ లీడర్ల ఫోన్ నెంబర్లతో పాటు వందల సంఖ్యలో ప్రైవేట్ వ్యక్తుల ఫోన్లను ట్యాపింగ్ చేశారు. ఇందులో ప్రణీత్‌రావుతో కలిసి పని చేసిన కానిస్టేబుల్ నుంచి అడిషనల్ ఎస్పీ స్థాయి అధికారి వరకు అక్రమాలకు పాల్పడినట్లు సిట్ దర్యాప్తులో వెల్లడైంది. ట్యాపింగ్ ద్వారా రికార్డ్ చేసిన ఆడియోలతో పలువురిని బ్లాక్‌మెయిల్ చేసినట్లు సిట్ ఆధారాలు సేకరించింది.

# బిజెపి ఎంపి రఘునందన్ రావుకు బెదిరింపులు

## చంపేస్తామంటూ మావోల పేరుతో కాల్

## ఎంపి ఫిర్యాదుతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

మెదక్ భాజపా ఎంపీ రఘునందన్‌రావు కు పీపుల్స్‌వార్ మావోయిస్టు పేరుతో బెదిరింపు కాల్ వచ్చింది. సోమవారం సాయంత్రంలోగా చంపుతామంటూ ఆగంతకుడు ఫోన్ చేశాడు. తాను మధ్యప్రదేశ్‌కు చెందిన మావోయిస్టునంటూ బెదిరించాడు. మేడ్చల్ జిల్లా దమ్మాయిగూడలో ఓ ప్రైవేటు పాఠశాల కార్యక్రమానికి ఎంపీ హాజరైన సమయంలో ఈ ఘటన జరిగింది. ఈ ఫోన్‌కాల్‌ను రఘునందన్ పీఏ లిఫ్ట్ చేశారు. బెదిరింపు కాల్‌పై డీజీపీ, మెదక్ జిల్లా ఎస్పీ, ఇతర ఉన్నతాధికారులకు రఘునందన్ ఫిర్యాదు చేశారు. బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్‌రావుని చంపేస్తామని పీపుల్స్ వార్ మావోయిస్టుల పేరుతో ఫోన్ చేసి బెదిరించారు. సోమవారం సాయంత్రంలోగా చంపుతామంటూ ఎంపీని హెచ్చరించారు. తాను మధ్యప్రదేశ్‌కి చెందిన మావోయిస్టునని ఓ ఆగంతకుడు ఫోన్‌లో బెదిరింపులకు పాల్పడ్డాడు. అయితే ఆ ఫోన్ కాల్‌ని రఘునందన్‌రావు పీఏ ఎత్తాడు. 912143352974 నంబర్ నుంచి ఫోన్ కాల్ వచ్చింది. దమ్మాయిగూడ ప్రాంతంలో ఉన్న రఘునందన్‌రావు పీఏకు బెదిరించారు. ఈ సంఘటన స్థానికంగా కలకలం సృష్టించింది. సోమవారం మేడ్చల్ జిల్లాలోని దమ్మాయిగూడలో రఘునందన్ రావు పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఎంపీ పాల్గొన్నారు. ఈ సమయంలోనే రఘునందన్‌రావుకి ఆగంతకుడి నుంచి ఫోన్ వచ్చింది. వెంటనే రఘునందన్ రావు అప్రమత్తమై తెలంగాణ డీజీపీ జితేందర్‌కి, సంగారెడ్డి ఎస్పీకి, ఇతర ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. రఘునందన్ రావు ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కాల్ నెంబర్ ఆధారంగా విచారణ చేస్తున్నారు. ఎక్కడ నుంచి ఈ కాల్ వచ్చిందనే దానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఈ విషయంపై బీజేపీ అగ్రనేతలు ఎంపీ రఘునందన్‌రావుకి ఫోన్ చేసి వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు.

# ప్రజలను మోసం చేయడంలో కాంగ్రెస్ ముందంజ

## గొల్ల కుర్మలను కూడా మోసానికి గురి చేస్తే ఎలా

## మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ హామీలను తుంగలో తొక్కిందని కాంగ్రెస్ పాలనపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీష్ రావు తీవ్రంగా విరుచుకుపడ్డారు. ఎక్స్ వేదికగా చేసిన వ్యాఖ్యలలో ఆయన, కాంగ్రెస్ ప్రభుత్వం పలు ప్రజా ప్రయోజన పథకాలను నిలిపి వేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా బంద్, గ్యాస్ బండకు రాయితీ బంద్, రాజీవ్ యువ వికాసం అమలుకు కాకముందే బంద్, గొర్రెల పంపిణీ మొత్తానికే బంద్.. ఇలా చెప్పుకుంటూ పోతే కాంగ్రెస్ పాలనలో అన్ని పథకాలు బందయినట్లే అని హరీష్ పేర్కొన్నారు. ఆత్మశుద్ధిలేని యాచార మదియేల, భాండశుద్ధి లేని పాకమేల? అనే సామెతను కోట్ చేస్తూ కాంగ్రెస్ నైతికతను ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రారంభించిన పథకాలను అటకెక్కించి, మేనిఫెస్టోలో ఊదరగొట్టిన హామీల అమలును గాలికి వదిలేశారు అంటూ ఆయన విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటి పరుగులు తీసినా, చేతల పరంగా మాత్రం ప్రజలు ఇంకా నిరీక్షణలోనే ఉన్నారని హరీష్ వ్యాఖ్యానించారు. ప్రజలను మోసం చేయడంలో కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయం లేదని, పాలన అంటే ప్రతిపక్షాలపై కక్ష సాధించడమేనా? అంటూ ఆయన ప్రశ్నించారు. యాదవ, కురుమ వర్గాలకు ఇచ్చిన హామీల అమలు విషయంలో కాంగ్రెస్ వైఫల్యాన్ని ఆయన ప్రస్తావించారు. వంద రోజుల్లో గొర్రెల పంపిణీ చేస్తామని చెప్పిన వాడివి, కానీ ఇప్పటి దాకా డీడీ డిపాజిట్ చేసిన వారి సొమ్ము కూడా తిరిగి ఇవ్వలేని దుస్థితి మీది. మాటలు విని విసిగిపోయిన యాదవ, కురుమ సోదరులు గాంధీ భవన్ ముందు గొర్రెలతో నిరసన అని వ్యాఖ్యానించారు. మీ మోసాన్ని ప్రజలు గుర్తుంచుకుంటారు.. ఇంకా జాగ్రత్త పడకపోతే ప్రజల తిరుగుబాటు తప్పదు అని హెచ్చరించారు.

# పేదల ఇళ్లపై, పోడు భూములపై బుల్డోజర్ దాడులు

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణలో పేదల ఇళ్లపై, పోడు భూములపై బుల్డోజర్ల దాడులు కొనసాగుతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా మండిపడ్డారు. హైదరాబాద్‌లోని పేదల ఇండ్లు కూల్చడం తర్వాత, ఇప్పుడు ఆదివాసీల పోడు భూములపైనా దాడులు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. ట్విటర్ వేదికగా స్పందించిన కేటీఆర్, 'పేదలపైనా, అడవులపైనా ఇప్పుడు బుల్డోజర్లు దాడి చేస్తున్నాయి. పోడు భూముల్లో వ్యవసాయం చేసి జీవిస్తున్న ఆదివాసీలపై పోలీసులు దాడి చేయడం అమానుషం' అని పేర్కొన్నారు. ప్రభుత్వానికి పేదల పట్ల మానవత్వం లేదు, ఆదివాసీల పట్ల కనికరం లేదు అని వ్యాఖ్యానించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చలేకపోయిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు వాటిని మరిపించేందుకు బలవంతపు చర్యలకు దిగుతోందని కేటీఆర్ ఆరోపించారు. 'హైడ్రా, మూసీ ప్రక్షాళన పేరుతో హైదరాబాద్‌లో పేదల ఇండ్లను కూల్చడం మొదలై.. పరిశ్రమల పేరుతో లగచర్ల, దిలావర్‌పూర్, పెద్ద ధన్వాడ, చారగొండ, సిరసనగండ్లలో రైతుల భూములపైనా దాడులు జరుగుతున్నాయి' అని చెప్పారు. పట్నం, పల్లె తేడా లేకుండా బుల్డోజర్లను పంపి ప్రజలను బెదిరించడం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యంగా మారిందని కేటీఆర్ ఆగ్రహించారు. 'ఇది కేవలం భూసేకరణ కాదు.. ప్రజా జీవనాధారాలపై కక్షసాధింపు చర్యలు. పేదల మీద కూల్చే, కాల్చే విధానాలే కాంగ్రెస్ పాలనకు గుర్తుగా మారుతున్నాయని విమర్శించారు.

# ఒలంపిక్స్‌లో మన సత్తా చాటాలి

## ఒలంపిక్ డే వేడుకల్లో జయేశ్ రంజన్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఒలింపిక్స్‌లో మన ప్రతిభను కనబరచడానికి కృషి చేయాలని తెలంగాణ ఐటీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో ఒలింపిక్ డే వేడుకలు నిర్వహించారు. 14 ప్రాంతాల నుంచి ఒలింపిక్ రన్ ద్వారా విద్యార్థులు ఇక్కడికి చేరుకున్నారు. ఈ సందర్భంగా జయేశ్ రంజన్ మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా చాలా దేశాలు ఒలింపిక్స్‌లో తమ సత్తా చాటుతున్నాయన్నారు. ఒలింపిక్ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం శుభవార్త చెబుతుందని చెప్పారు. ప్రభుత్వం త్వరలో ప్రతిష్ఠాత్మకంగా తీసుకువస్తున్న కొత్త క్రీడా పాలసీకి ఆమోదం తెలపనుందని పేర్కొన్నారు. తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా క్రీడా పాలసీని తీసుకు వస్తోందన్నారు. దీని తర్వాత క్రీడాకారులకు మంచి ప్రోత్సాహకాలు ఉంటాయని చెప్పారు. గత ప్రభుత్వంలో చాలామందికి అన్యాయం జరిగిందన్నారు. వారికి త్వరలో మంచి భవిష్యత్తు ఉంటుందని చెప్పారు. పతకాలు సాధించిన క్రీడాకారులకు ఉద్యోగాలు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి, పారా ఒలింపిక్ పతక విజేత దీప్తి జీవాంజి పాల్గొన్నారు.



# రోడ్ల పైన వ్యాపారాలు చేసి ట్రాఫిక్ ప్రమాదాలు సృష్టించవద్దు

## మార్కెట్ లో మీకు కేటాయించిన చోట వ్యాపారం చేయాలి



వరంగల్, అక్షిత బ్యూరో: కూరగాయలు వీధి వ్యాపారం చేస్తున్న వారు మార్కెట్లో వ్యాపారం చేసుకోవాలంటే ఇబ్బందులు పడుతున్నారు. వారికి మార్కెట్లో వ్యాపారం చేసుకునేందుకు అవకాశం కల్పిస్తున్నప్పటికీ వారు కోరుకున్న స్థలం ఇప్పించినప్పటికీ కూడా మార్కెట్ రోడ్డు లోపలికి ఉన్నందున కొనుక్కున్నేవారు రోడ్లమీదనే ఎక్కువ కొరుకుంటున్నారని కాబట్టి రోడ్ల మీదనే వ్యాపారం చేస్తామని మొండికేస్తున్నారు. రోడ్ల మీద వ్యాపారం చేయడం వల్ల కూరగాయలు పాడవుతూ అవే కూరగాయలు జనాలకు తినిపిస్తూ, ట్రాఫిక్ సమస్యలు కలిగిస్తూ వచ్చిపోయే బాటసారిలకు ఇబ్బందులకు గురి చేస్తున్నారు. గతంలో రోడ్లపై వ్యాపారం చేస్తున్న వారు ఒక ట్రాక్టర్ ప్రమాదంలో ఇద్దరు మరణించినారు. ట్రాఫిక్ ఇబ్బందులు విషయమై అనేకసార్లు మున్సిపల్ కార్పొరేషన్ దృష్టికి స్థానిక గత శాసనసభ్యుడు ప్రస్తుత శాసనసభ్యునికి తెలిపినప్పటికీ వారు సైతం ఎన్నిసార్లు హెచ్చరించినా రోడ్డుపై వ్యాపారం చేస్తున్న వారి తీరు మారడం లేదని మాజీ కార్పొరేటర్ బిజెపి సీనియర్ నాయకుడు రామలింగ ఆధ్వర్యంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బాచ్ పై కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నెక్కొండ కోమల కిషన్ కార్పొరేటర్ వెంకటలక్ష్మి కూరగాయల మార్కెట్ కాజీపేట అధ్యక్షుడు బిక్షపతి శ్రవణ్ రంజిత్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ స్పందిస్తూ రెండు రోజుల్లో పూర్తిస్థాయి ఇన్స్పెక్షన్ చేయించి రోడ్డుపై వ్యాపారస్తులు ఉండకుండా మార్కెట్లోనే వ్యాపారం చేసుకునేలా అధికారులను పంపించి సమస్య పరిష్కారం చేస్తామని అన్నారు. సమస్య పరిష్కారం చేయకపోతే కార్పొరేషన్ ముందు ధర్నా నిర్వహిస్తామని కూరగాయల మార్కెట్ నిర్వాహకులు తెలిపారు.

## వరంగల్ నగర సమగ్రాభివృద్ధికి,వంద రోజుల ప్రణాళిక

### పరిసరాలు, పర్యావరణం ,చెత్త నిర్వహణ పట్ల అప్రమత్తంగా ఉండాలి కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి



వరంగల్, అక్షిత బ్యూరో: గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 22 వ డివిజన్ మర్రి వెంకటయ్య కాలనీలో మహా నగర పాలక సంస్థ నిర్వహించిన 100 రోజుల కార్యక్రమంలో భాగంగా స్థానిక కార్పొరేటర్ బసవరాజ్ కుమారస్వామి కాలనీలో పర్యటించి తడి, పొడి, ప్రమాదకర చెత్త వేరు చేసి వేయాలని సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ప్రతి ఒక్కరు పరిశుభ్రంగా ఉండాలని కోరారు. కాలనీలో ఉంటున్న ప్రజల కోరిక మేరకు కోతుల బెడదలతో ఇబ్బంది పడుతున్న వారి కొరకు కోతుల బోన్ ఏర్పాటు చేయించారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ గోపాల్ మధుకర్ మలేరియా సిబ్బంది, కాలనీవాసులు మున్సిపాల్ సానిటరీ సూపర్వైజర్ భాస్కర్, సిబ్బంది పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ అధ్యక్ష పదవి రూరల్ ప్రాంతంలో ఉన్న సీనియర్లకు ఇవ్వాలి

తిరుమలగిరి , అక్షిత ప్రతినిధి:- త్వరలో జరగనున్న కాంగ్రెస్ పార్టీ మండల గ్రామ నియోజకవర్గ స్థాయి కమిటీల్లో గత 20 సంవత్సరాలు గా కాంగ్రెస్ పార్టీ ని నమ్ముకొని రూరల్ గ్రామీణ ప్రాంతంలో పనిచేస్తున్న సీనియర్లకు అవకాశం కల్పించాలని తిరుమలగిరి మండల కాంగ్రెస్ నాయకులు గజ్జి లింగన్న యాదవ్ కోరారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత పది సంవత్సరాల బి ఆర్ ఎస్ పాలనలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై దాడులు చేస్తూ ఎన్నో తప్పుడు కేసులు ఇబ్బందులకు గురిచేసిన ధైర్యం చెడిపోకుండా కాంగ్రెస్ పార్టీ కోసం మూడు రంగుల జెండా పట్టుకొని ముందుకు నడుస్తున్న రూరల్ పరిధిలో ఉన్న సీనియర్ కాంగ్రెస్ నాయకులకే తిరుమలగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి ఇవ్వాలని ఆయన కోరారు. గ్రామాలలో ఎన్నో సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తూ గత పాలకుల చేతుల్లో ఎన్నో అవమానాలు ఎదుర్కొని కష్టనష్టాలకు ఎదురీది పనిచేసిన వారికే పదవులు కట్టబెట్టాలని అన్నారు. శాసనసభ ఎన్నికల్లో తుంగతుర్తి నియోజకవర్గం నుండి శాసనసభ్యులు మందుల సామేలు గెలుపు కోసం సీనియర్ కాంగ్రెస్ నాయకులు అహర్నిశలు కష్టపడి 52,వేల పైచిలుకు మెజార్టీ రాక కోసం ఎంతో కృషి చేశారని ఆయన అన్నారు. అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ వారికి అండగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎంతో కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి పట్టణ స్థాయి నాయకులకు కాకుండా గ్రామీణ ప్రాంత స్థాయి నాయకులకు అవకాశం ఇవ్వాలని కోరారు. ఎన్నికల ముందే పార్టీలో చేరి పదవుల కోసం పాకులాడే వారికి పదవులను కట్టబెడితే సీనియర్లు ఉనికునే పరిస్థితి లేదని ఆయన అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ నాయకులు సీనియర్లను గుర్తించి వారికి సముచిత స్థానం కల్పించాలని కోరారు.



## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### - పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలి (సిఐటియు)



నాంపల్లి, అక్షిత న్యూస్: గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు తెలంగాణ గ్రామ పంచాయతి ఎంప్లాయిస్&వర్కర్స్ యూనియన్ (సిఐటియు) మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలియజేసి ఎంపీఓ రూప్సే కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా నాంపల్లి చంద్రమౌళి పాల్గొని మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని పెండింగ్లో ఉన్న వేతనాలను విడుదల చేయాలని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు పెండింగ్ లో వేతనాలు ఉండడంతో కార్మికుల కుటుంబాల్లో ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని గ్రామపంచాయతీ కార్యదర్శులు వర్కర్లపై దురుసుగా ప్రవర్తిస్తూ బెదిరింపులకు గురిచేస్తున్నారని వెంటనే ఆపాలి అని అన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కరిస్తామని వారిని పర్మినెంట్ చేస్తామని కనీస వేతన నిర్ణయిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిన వాటిని తుంగలో తొక్కి కార్మికులను ఇబ్బంది గురి చేస్తుందని వెంటనే ఇచ్చిన హామీని ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు జులై 9న దేశవ్యాప్తంగా సమ్మె నిర్వహించడం జరుగుతుందని ఈ సార్వత్రిక సమ్మెలో కార్మికులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మాజీ మండల అధ్యక్షుడు నాంపల్లి నరేష్, మండల ఉపాధ్యక్షుడు అబనబోన వెంకటయ్య,ఎదుళ్ళ వెంకటయ్య, జూమికెలాల్, బిక్కుసులోచన,రాములమ్మ చంద్రమ్మ,రవితేజ, లాలయ్య, వేలాద్రి,తదితరులు పాల్గొన్నారు.

## మంగపేటలో ఘనంగా శ్యామ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలు



అక్షిత బ్యూరో: ములుగు జిల్లా మంగపేట మండల కేంద్రంలో బిజెపి పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు రావుల జానకి రావు గారి ఆధ్వర్యంలో డా,శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు, దేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు, ఈ సందర్భంగా రావుల జానకి రావు గారు మాట్లాడుతూ అఖండ భారత దేశ స్ఫూర్తిని గుండె గుండెలోను రగిలించిన జాతీయవాది నిరాడంబరతకు నిదర్శనంగా నిలిచిన జనసేత దేశభక్తికి నిలువుట్టంగా నిలిచిన స్ఫూర్తి ప్రదాత డాక్టర్ శ్యామ ప్రసాద్ గారు అని కొనియాడారు భారత దేశంలో సంపూర్ణంగా విలీనమైన జమ్ము కాశ్మీర్ రాష్ట్రానికి ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే ఆర్టికల్ 370 కి వ్యతిరేకంగా శ్యామప్రసాద్ ముఖర్జీ యుద్ధం ప్రకటించాడు, కాశ్మీర్ కోసం తన ప్రాణాల్ని త్యజించిన మహనీయుడు శ్యామాప్రసాద్ ముఖర్జీ అని అన్నారు, భారతదేశ ఐక్యత సమగ్రతను కాపాడే రీతగా వారు చేసిన పోరాటం ప్రతి భారతీయునికి ప్రేరణాత్మకం విలువల కోసం కట్టుబడిన వారి జీవితం యువతకు స్ఫూర్తిదాయకం స్వాతంత్రానంతరం భారతదేశంలో జాతీయవాద రాజకీయాలను ముందుకు నడిపించేందుకు జనసంఘ్ స్థాపించి ఎందరికో మార్గదర్శనం చేసిన శ్రీ శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఏ దేశమే, దో నిషాన్ ,దో ప్రధాన్ , దో విధాన్ నహి చలేగా అని నినదించి సాకారం చేసిన చేసే ప్రయత్నంలో ఆయన చేసిన త్యాగం చిరస్మరణీయం ఆయన ఉన్నతమైన ఆదర్శాలు ఎందరికో ప్రేరణ ఇస్తాయి, ఆయన తన జీవితాన్ని దేశ ఐక్యత పురోగతి కోసం అంకితం చేశారని కొని ఆడారు,ఈ కార్యక్రమం అనంతరం అధ్యక్షులు ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగింది, ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి, లింగంపల్లి శ్రీనివాస్ లింగంపల్లి శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షులు, ఎర్రం గారి వీరకుమార్, సీనియర్ నాయకులు, గూడ యాదగిరి, సుంకోజ్ సత్యం, ఉపాధ్యక్షులు, రామగిని నరేందర్,, ప్రధాన కార్యదర్శి, బొల్లి కొండ సాంబయ్య, కార్యదర్శి, మీనుగు తిరుపతి, సోషల్ మీడియా ఇన్చార్జ్ ఎంబటి నవీన్ ,బూత్ అధ్యక్షులు, కావిరి సునీల్, కుర్సం గణేష్, సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డా,శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి

చేర్యాల, అక్షిత ప్రతినిధి: చేర్యాల మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు వడ్లకొండ సంజీవులు ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో ని పాత బస్టాండ్ వద్ద డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించి ఆయన దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. అనంతరం మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ఉమారాణి, బిజెపి సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు బూరుగు సురేష్ గౌడ్, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నర్ర మహేందర్రెడ్డి, సీనియర్ నాయకులు పోతుగంటి రాందాస్, ముచ్చంతుల సిద్దారెడ్డి, కాశెట్టి పాండు, మండల ప్రధాన కార్యదర్శి తెల బాలరాజు, నాయకులు వడ్లకొండ వెంకటేశం, నిమ్మ మహేందర్ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి ఆవుల అజిత్ యాదవ్, చల్ల బాల్ రెడ్డి, బయ్యారపు యాదగిరి, కుర్రారం బాల్ నరసయ్య, ఎండి షాదుల్లా, బింగి శ్రీనివాస్, ఆకుల శివయ్య, ఆకుల దినేష్, గుంటి రాములు, కాకోజి సాయికుమార్ పాల్గొన్నారు.



## పరుగు క్రీడలో రాణించిన కానిస్టేబుల్ ను అభినందించిన సీపీ



వరంగల్, అక్షిత బ్యూరో: వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆర్మ్డ్ రిజర్వ్ విభాగంలో కానిస్టేబుల్ గా పనిచేస్తున్న సాయి రాం గత వారం లో ఖ్మాల్స్ వారి ఆధ్వర్యంలో హైదరాబాద్ నిర్వహించిన అతి పెద్ద పరుగు పోటీలో సాయిరాం పాల్గొని సిల్వర్ మెడల్ ను సాధించాడు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సాయిరాం ను అభినందించడంతో పాటు రాబోవు రోజుల్లో మరిన్ని పతకాలను సాధించాలని, క్రీడల్లో రాణించే పోలీస్ క్రీడాకారులను ప్రోత్సాహం అందించడం జరుగుతుందని సీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ సురేష్ కుమార్, అడ్మిన్ ఆర్. ఐ పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద





వరంగల్, అక్షిత బ్యూరో: వరంగల్ జిల్లా కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద వివిధ సమస్యల నుంచి వచ్చిన బాధితుల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజా ఫిర్యాదుల్లో వచ్చే దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సమస్య పరిష్కారం కాకపోతే బాధితునికి సమస్యను వివరించి పరిష్కారం ఎక్కడ చేసుకోవాలో తెలియజేయాలని తద్వారా ప్రభుత్వ యంత్రాంగం జవాబుదారీతనం పైన ప్రజలకు నమ్మకం కలుగుతుందని ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. ప్రజా ఫిర్యాదుల్లో వచ్చే ఏ ఒక్క దరఖాస్తులు కూడా నిర్లక్ష్యం చేయరాదని వెంటనే సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు వరంగల్ జిల్లా వివిధ మండలాల నుంచి వచ్చిన మున్సిపల్ రెవెన్యూ పెన్షన్ల సంబంధించిన బాధితులు కార్యక్రమంలో అర్జీల సమర్పించారు.

## డ్రగ్స్ భూతాన్ని తరిమి కొట్టండి

### యస్ ఐ సి హెచ్. వెంకటేశ్వర్లు తిరుమలగిరి

తిరుమలగిరి , అక్షిత ప్రతినిధి:- మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగంగా ఈరోజు తిరుమలగిరి చౌరస్తా లో ప్రజలకు డ్రగ్స్ నివారణపై తిరుమలగిరి పోలీసు సిబ్బంది పోలీసు కళాబృందం తో అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా యస్ ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మన పిల్లలు మన యువత డ్రగ్స్ కు దూరంగా ఉండేలా చూడాలని ఎవరైనా ఇలాంటి వాటికి అలవాటు పడితే తక్షణం పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని కోరారు. మన గ్రామాలను డ్రగ్స్ రహిత గంజాయి రహిత గ్రామాలుగా మార్చుకోవాలని కోరారు. డ్రగ్స్ వినియోగించడం వల్ల యువశక్తి నిర్వీర్యం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏ ఎస్ ఐ నికోలస్, కానిస్టేబుల్స్ నరేష్ నాయక్, శివ కృష్ణా రెడ్డి , కళబృంద ఇన్చార్జ్ ఎల్లయ్య సభ్యులు గోపయ్య, కృష్ణ, నాగార్జున, ఈశ్వర చారి, గురు లింగం పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

## సంపాదకీయం...

# బనకచర్లపై బిఆర్ఎస్ రాజకీయ చిచ్చు !



బనకచర్ల ప్రాజెక్టుపై రాజకీయ నాయకులు మళ్లీ వివాదం రేపి పబ్బం గడుపుకునే ప్రయత్నంలో ఉన్నారు. గతంలో ఉమ్మడి ఎపిలో బాబ్లీ గొడవ చేశారు. అది సమిసిపోయింది. తాజాగా బనకచర్ల దొరికింది. ఇప్పుడు దీనిని సాగదీస్తూ, సమస్యలను పక్కదారి పట్టించే ప్రయత్నం చేసే యత్నాలు మొదలయ్యాయి. రాయల సీమకు నీరందిస్తామని జగన్‌తో లంచ్ మీటింగ్‌లో ప్రకటించిన కెసిఆర్ పార్టీ బిఆర్ఎస్ ఇప్పుడు బనకచర్లపై విమర్శలు అందుకుంది. బనకచర్ల అనేది వృధాగా పోతున్న గోదావరి నీళ్లను మాత్రమే నిల్వచేసే ప్రాజెక్ట్. దీని నిర్మాణంతో ఎగువన ఉన్న తెలంగాణలో నీటిని తరలించుకునే అవకాశం లేదు. పైన నీళ్లు లేకుంటే గోదావరి ఎండిపోతుంది. అప్పుడు బనకచర్లకు నీరు వెళ్లడం అసాధ్యం కూడా. మొన్నటి వరకు తెలుగు రాష్ట్రాలు ఒక్కటే. ఉమ్మడి ఎపి అయినా, విడిపోయి రెండు రాష్ట్రాలుగా వేరయినా రైతులు, ప్రజలు ప్రయోజనాలు పొందాల్సిందే. నిజానికి గోదావరిలో ఏటా వందల టిఎంసిల నీరు వృధాగా సముద్రంలో కలుస్తున్నాయి. ఇలా మనం ఏటా వర్షాకాలంలో వృధాగా పోతున్న నీటిని చూసి చింతిస్తున్నాం తప్ప అడ్డుకట్ట వేయడానికి ప్రయత్నించడం లేదు. కాళేశ్వరం పేరుతో కట్టిన ఆనకట్ట వృధాగా పోయింది. కేవలం కమీషన్ల కోసం కట్టి ఇంజనీరింగ్ ప్రతిభ అని చెప్పుకున్న కెసిఆర్, ఇప్పుడేమో, దానిపై విచారణ సాగగానే మాటమారుస్తున్నారు. కాళేశ్వరం సరిగా కట్టివుంటే, సరైన ప్రాంతంలో డిజైన్ చేసివుంటే గోదావరి నీళ్లను మనం ఉపయోగించుకునే వీలుండేది. కానీ ఇప్పుడది తెల్ల ఏనుగులా మారింది. రాజకీయ నాయకులు తమ పబ్బం గడుపుకోవడానికి ఎలా వ్యవహరిస్తారన్న దానికి కాళేశ్వరం ప్రత్యేక ఉదాహరణ. బిబిసి సహా అనేక చోట్ల దీనిని మానవనిర్మిత అద్భుతంగా ప్రచారం చేసుకున్న కెసిఆర్, ఆయన బృందం ఇప్పుడు కేబినేట్ అనుమతితోనే నిర్మించామని మాటమార్చారు. నిజానికి గోదావరి జలాలను ఎంతగా వినియోగించుకుంటే అంతమంచిది. చుక్కనీరు కూడా సముద్రంలో కలిసి పోకుండా తెలంగాణ, ఎపిలు ఉమ్మడిగా ప్రణాళికలు సిద్దం చేయాలి. అంతేగాని వివాదాలు కాదు. దీనికోసం కేంద్రాన్ని కలవడం, సుప్రీం కోర్టుకు వెళ్లడం సరికాదు. ఈ వ్యయహారంలో చిచ్చురాజేసి చలి కాచుకోవాలన్న బిఆర్ఎస్ ప్రయత్నాలు కూడా ఆమోద యోగ్యం కాదు. నిజానికి బనకచర్ల అనుసంధానంపై రగడను బీఆర్ఎస్ పార్టీ ప్రముఖంగా లేవదీసింది. ఆ పార్టీ అధికార మీడియాలో ప్రతిరోజూ వరసబెట్టి ఈ అనుసంధానానికి, ఆంధ్రప్రదేశ్‌కు వ్యతిరేక కథనాలు వస్తున్నాయి. ఎగువ రాష్ట్రమైన తెలంగాణ ఉపయోగించుకోగా మిగిలిన నీరే కిందకు పోతుందనే స్పృహ లేకుండా బీఆర్ఎస్ తీరు ఉంది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ కుంభకోణం బీఆర్ఎస్ పార్టీ మెడకు చుట్టుకోవడంతో దాన్ని పక్కదారి పట్టించేందుకు బనకచర్ల వ్యవహారాన్ని బిఆర్ఎస్ ప్రచారం చేసుకుంటోంది. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీలో పిల్లర్లు దెబ్బ తిని నీటిని నిల్వ చేయక పోవడానికి, అవినీతిపై కమిషన్ విచారణ చేయడంతో వ్యూహాత్మకంగా బిఆర్ఎస్ బరితెగింపు రాజకీయం చేస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై న్యాయ విచారణ జరుపుతున్న ఘోష్ కమిషన్ ముందు కేసీఆర్ విచారణకు హాజరై ప్రశ్నలకు సమాధానమిచ్చారు. అయితే కాళేశ్వరం ఎపిసోడ్ నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకు బీఆర్ఎస్ పార్టీ బనకచర్ల అనుసంధానం ప్రాజెక్టుపై దుమ్మెత్తి పోస్తోందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇలాంటి వాదనలు తీసుకుని వచ్చే వారి రాజకీయ దురుద్దేశ్యాలను ఎండగట్టాల్సిందే. ఈ నీటిని పూర్తిగా ఎలా నిలువరించాలో ఆలోచన చేయాలి. తెలంగాణ వాడుకోగా మిగిలిన నీళ్లు కిందకు వస్తేనే ఆంధ్రప్రదేశ్ ఉపయోగించుకొనే వీలుంటుంది. అప్పుడే బనకచర్లకు నీరు వెళుతుంది. అంతే తప్ప సముద్రంలోకి వెళ్లదు. ఈ ఆలోచన మంచిదే. మహారాష్ట్ర కట్టిన బాబ్లీ ప్రాజెక్టు గేట్లు ఎత్తితేనే శ్రీరామ్‌సాగర్‌కు నీళ్లు వస్తున్నాయి. గోదావరి నదిలో దిగువ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ తన వాటాకు మించి ప్రాజెక్టులు కట్టుకొంటే పై నుంచి అవసరమైన మేరకు నీళ్లు రాకుంటే అవి వృధాగా ఉండాల్సిందే. బనకచర్ల ద్వారా వృధానీటి తరలింపు సఫలమైతే నదుల అనుసంధానానికి అడుగు వేసిన వారం అవుతాం. కేంద్రం కూడా ఇలాంటి సమస్యలపై సత్వరంగా స్పందించి, ఇరు రాష్ట్రాల ప్రతినిధులతో చర్చించాలి. అంతేతప్ప తాత్సారం చేయరాదు. చోద్యం చూడరాదు. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య నీటివాటాల వివాదం అపరిష్కృతంగా ఉంది. కృష్ణా విషయంలో తరచూ కీచులాటలు తప్పడం లేదు. ఒకవేళ బనకచర్ల సాకారం అయితే కృష్ణాపై ఒత్తడి తగ్గుతుంది. గోదావరి ట్రిబ్యునల్ కేటాయించిన 1486.85 టీఎంసీల్లో 957.85 టీఎంసీల నీళ్లు తమవని తెలంగాణ చెబుతున్నది. ఇదే నిజమైతే...ఈ నీటిని నిలవచేయడానికి అవసరమైన ప్రాజెక్టులు నిర్మించాలి. ట్రిబ్యునల్ నియామకమైతే దాని ముందు తన వాటాను గురించి వాదించవచ్చు. ప్రస్తుతం తను చెబుతున్న వాటా మేరకు కొన్ని ప్రాజెక్టుల డీపీఆర్‌లు ఆమోదం కోసం కృషి చేస్తున్నది. తెలంగాణ కూడా గోదావరి జలాలను ఒడిసిపట్టే ప్రయత్నం చేయడంలో తప్పు లేదు. అయితే దిగువ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ ఎన్ని ప్రాజెక్టులు కట్టుకున్నా, ఇక్కడి నుంచి నీరు కిందికి పోతేనే వారి ప్రయత్నం ఫలిస్తుంది. ఎగువ రాష్ట్రాలు నిర్మించే ప్రాజెక్టులపై సాధారణంగా దిగువ రాష్ట్రాలు అభ్యంతరాలు చెబుతాయి. ఎందుకంటే దిగువన ఉన్న తమకు నీరు వస్తుందో రాదో అన్న భయం ఉంటుంది. ఆల్మట్టి, నారాయణపూర్ , బాబ్లీ ప్రాజెక్టులు ఇలా కట్టినవే. దీంతో కృష్ణా గోదవరుల్లో సకాలంలో నీరు రావడం లేదు. ఎగువన భారీ వర్షాలు పడి, ప్రాజెక్టుల్లోకి నీరు వస్తేనే కృష్ణమ్మ గలగలలు వినిపిస్తాయి. ఇదే క్రమంలో తెలంగాణ ప్రాజెక్టులు కడితే ఎపికి నష్టం తప్ప, ఎపి ప్రాజెక్టులు కడితే తెలంగాణకు నష్టం ఉండబోదు. పోలవరం వల్ల వరద ముంపు ఉందంటున్న తెలంగాణ నేతలు, దానినీరు మరింతగా రాకుండా కిందకు వెళితే మంచిదే అన్న విషయం ఆలోచించడం లేదు. దిగువన ఉండే ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టులు కట్టుకొంటే ఎగువన వుండే తెలంగాణకు ఏ విధంగా నష్టం కలుగుతుందో బిఆర్ఎస్ నేత హరీష్ రావు చెప్పాలి. రాయలసీమకు నీళ్లు పారిద్దామన్న కెసిఆర్ ఈ పంచాయితీపై ఎందుకు నోరు మెదపడం లేదో చెప్పాలి. తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఉన్న ప్రాజెక్టులకు వాడుకోగా ఏటా అపారమైన వరదనీరు వెల్లువెత్తుతుంది. ఈ వరదనీటిని వాడుకొనేందుకే గోదావరిపై బనకచర్ల అనుసంధానం రూపకల్పన చేస్తున్నారు. ఈ వివాదం జటిలం కావడానికి బిఆర్ఎస్ కారణం తప్ప మరొకరు కాదు. దీంతో పాటు జగన్మోహన్‌రెడ్డి కూడా బాధ్యులే. 2020లో జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో కృష్ణ జలాలు పంపకానికి తోడు, గోదావరి జలాల వాటాలు తేల్చేందుకు ట్రిబ్యునల్ వేయాలని తీర్మానం చేశారు. అయితే కృష్ణ జలాల ట్రిబ్యునల్ కోసమే కేసీఆర్ పట్టుబట్టారు. దానితో బీజేపీ 2023 ఎన్నికల్లో రాజకీయ లబ్ది కోసం కృష్ణా ట్రిబ్యునల్ వేసింది. కానీ గోదావరి ట్రిబ్యునల్ ఇంతవరకు వేయలేదు. కేసీఆర్ లాగా జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం గోదావరి ట్రిబ్యునల్ కోసం కేంద్రం వెంట పడలేదు. సంవత్సరం గడచిపోయినా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కూడా గోదావరి ట్రిబ్యునల్‌పై అంత పట్టుదలగా లేదు. గోదావరి ట్రిబ్యునల్ నియామకమై ఎవరి వాటాలు ఎంతో తేలిపోయి ఉంటే, ఇప్పుడు గోదావరి బనకచర్ల అనుసంధానంపై తెలంగాణ వ్యతిరేకించే అవకాశం ఉండేది కాదు. పైగా ఏ నదీ పరీవాహక ప్రాంతంలోనైనా చిట్టచివరన వుండే రాష్ట్రానికి మిగులుతో పాటు వరద జలాలపై హక్కులు లభిస్తాయి. ఇది గుర్తిస్తే మంచిది

# గెస్ట్ హౌస్ కథ కంచికెన.. చర్యలు ఉన్నట్టా..లేనట్టా..?

### కోర్ట్ ఆర్డర్ ఉందంటూ కాలయాపన రెవెన్యూ అధికారుల పై పలు అనుమానాలకు తవ్విస్తుందని వినికిడి..

### వార్తా కథనలు తో గేటును మాత్రమే తొలగుంచి వెనుతిరిగిన రెవెన్యూ అధికారులు..

### ప్రభుత్వ భూమిలో గెస్ట్ హౌస్ నిర్మాణంపై ఈ నెల 16న ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన ఆకుల సతీష్ తదితరులు..

**మేడ్చల్,అక్షిత బ్యూరో:**

దుండిగల్ గండి మైసమ్మ మండల పరిధిలో ప్రభుత్వ స్థలాలు పర్యవేక్షణలో లోపం మా.విమర్శలు.బలంగా.వినిపిస్తున్నాయి.ప్రభుత్వ స్థలాలను కాపాడాల్సిన రెవెన్యూ అధికారులు కాసులకు కక్కుర్తి పడుతూ కబ్జాదారులకు సహకరిస్తున్నారని బలంగా విమర్శలు వినిపిస్తున్నాయి. విలువైన ప్రభుత్వ స్థలాలు.కనుమరుగవుతున్నాయి, బౌరంపేట సర్వే నంబర్ 166 ప్రభుత్వ స్థలంలో ఎన్ ఓ సి లేకుండా ఎటువంటి నిర్మాణాలు చేపట్టారాదు...మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ గండిమైసమ్మ మండల పరిధి బౌరంపేట గ్రామంలోని సర్వేనెంబర్ 166/15 లో రెండు ఎకరాల ప్రభుత్వ స్థలం స్థానిక ఓ పార్టీ నాయకులకు ఫలహారంగా మారింది.దాదాపు 20 కోట్లు విలువ చేసే ఈ స్థలంలో జి 9 పట్టాలు ఉన్నాయని సాకుతో తాము కొనుగోలు చేశామని కొందరు వ్యక్తులు రెండు ఎకరాల ప్రభుత్వ స్థలంలో విలాసవంతమైన గెస్ట్ హౌస్ నిర్మించారు.అందులో



చెట్లు ఏర్పాటు చేసి స్విమ్మింగ్ పూల్ నిర్మాణం చేపట్టి దర్జాగా ప్రభుత్వ స్థలాన్ని వాడుకుంటూాయ దేచ్చగా అనుభవిస్తున్నాడు.దర్జాగా ప్రభుత్వ



భూమి కబ్జా పలు పత్రికలో ప్రత్యేక కథనలు వెలువడంతోపాటు స్థానికంగా ఉండే వివిధ పార్టీలకు చెందిన నాయకులు,దుండిగల్ మండల రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు దీంతో స్థలాన్ని పరిశీలించిన రెవెన్యూ అధికారాలు కేవలం గేటు మాత్రమే కూల్చి వెనుతిరిగి వెళ్ళిపోయారు.దీంతో నివ్వర పోయిన బౌరంపేట వాసులు కబ్జా వ్యవహారం మల్కాజ్గిరి ఆర్టీవో దృష్టికి తీసుకువెళ్లారు.ఆర్డీవో స్పందించి ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలను తొలగించాలని ఆదేశాలు ఇచ్చారు అని సమాచారం

### కోర్టు స్టే ఆర్డర్ ఉందని రెవెన్యూ అధికారులు కాలయాపన..

బౌరంపేట సర్వే నంబర్ 166/15లో 20 కోట్ల విలువచేసే ప్రభుత్వ భూమిలో గెస్ట్ హౌస్ నిర్మాణం జరగడంతో వార్త కథనాలు ఫిర్యాదుల ఆధారంగా కూల్చివేతలు వెళ్లిన దుండిగల్ రెవెన్యూ అధికారులు ప్రహరీ గోడ గేటు మాత్రమే కూల్చి వెనుతిరిగి వెళ్లారు,అయినా ఫిర్యాదులు ఆగకపోవడంతో కబ్జాదారులకు కోర్టుకు వెళ్ళండి అంటూ రెవెన్యూ అధికారులు సలహా ఇచ్చారని ఆరోపణలు ఉన్నాయి.దీంతో సదరు కబ్జాదారుడు 9వ తేదీన హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.పదవ తేదీన న్యాయస్థానం సదరు పిటిషన్ ను డిస్పోజల్ చేసింది.కబ్జాలపై విలేకరులు ప్రశ్నించడంతో కోర్ట్ ఆర్డర్ ఉందని మొదట బుఖాయించారు.ఆ తర్వాత ఆన్లైన్ లో ఎటువంటి ఆర్డర్ లేదని అడగడంతో పీటీషనర్ తరఫున లాయర్ తమకు టపాలో పంపారని రెవెన్యూ అధికారి సూచించడం గమనార్హ.న్యాయవాది ఓ లేఖ రాసి ఎమ్మార్వో కు డైరెక్షన్ ఇచ్చే చట్టం ఎక్కడ ఉందా..? అది చెల్లుతుందా..,? రెవెన్యూ అధికారులు సమాధానం ఇస్తున్న తీరు కబ్జాదారులను కాపాడేందుకు అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి,కలెక్టర్ పరిశీలించి సదరు నిర్మాణాలపై చర్యలు తీసుకొని కబ్జాదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలంటూ డిమాండ్లు వినిపిస్తున్నాయి.

### ప్రజావాణిలో ఫిర్యాదు..

దుండిగల్ మండలం,బౌరంపేట గ్రామం సర్వే నంబర్ 166/15 నందు 4.08 ఎకరాల ప్రభుత్వ భూమిని లావణ్య పట్టా కింద బొద్దుల లక్ష్మయ్య,నరేష్,మహేష్ అనే వ్యక్తులకు కేటాయించింది,కొంత భూమిని జి9 పట్టా ఉందని కొనుగోలు చేసిన మన్నే సత్యనారాయణ అనే వ్యక్తి రెవెన్యూ ఎన్ఓసి లేకుండా ప్రభుత్వ భూమిలో గెస్ట్ హౌస్ నిర్మాణం చేపట్టడంతో మండల రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు అందింది,నామమాత్రపు కూల్చివేతలు చేపట్టి వెనుతిరిగారని అక్రమనిర్మాణాన్ని కూల్చివేసి విలువైన ప్రభుత్వ స్తలాన్ని కాపాడాలని నిజాంపేట బిజెపి మాజీ అధ్యక్షుడు ఆకుల సతీష్ ఈనెల 16న ప్రజావాణిలో ఫిర్యాదు చేశాడు,అధికారులు చర్యలకు వెనకడుగు వేస్తుండడం పలు అనుమానాలు రేకెత్తిస్తున్నాయి,హై కోర్టు నుండి గెస్ట్ హౌస్ అక్రమ నిర్మాణదారులకు అనుకూలంగా తీర్పు వచ్చేవరకు వేచివుండే ధోరణిలో అధికారులు ప్రవర్తిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### చర్యలు తప్పవు...మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా..ఆర్డీఓ శ్యాం ప్రకాష్

బౌరంపేట సర్వే నంబర్ 166/15 ప్రభుత్వ భూమిలో నిర్మిస్తున్న అక్రమ గెస్ట్ హౌస్,స్విమ్మింగ్ పూల్ నిర్మాణంపై మల్కాజిగిరి ఆర్డీఓ శ్యాం ప్రకాష్ ను వివరణ కోరగా అక్రమ గెస్ట్ హౌస్ నిర్మాణం తన దృష్టిలో ఉందన్నారు,గెస్ట్ హౌస్ నిర్మాణం ప్రభుత్వ భూమిలో నిర్మించినట్లు గుర్తించామన్నారు,అక్రమ నిర్మాణదారుడు కూల్చివేతలు ఆపాలంటూ కోర్టును ఆశ్రయించాడని,కబ్జాదారుడికి ఇప్పటికే నోటీస్ లు పంపామని సాధ్యాసాధ్యాలను పరిశీలించి త్వరలో కూల్చివేతలు చేపడుతామన్నారు, ప్రభుత్వ భూమిని ఆక్రమించి అక్రమనిర్మాణాలు చేపడితే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదన్నారు..



www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక


# ఆట



# రికార్డుల మోత మోగిస్తున్న పంత్

**అక్షిత ప్రతినిధి :**







భారత జట్టు వైస్ కెప్టెన్, వికెట్ కీపర్–బ్యాట్స్‌మన్ రిషబ్ పంత్ టెస్ట్ క్రికెట్‌లో మరో రికార్డు నెలకొల్పాడు. ఇంగ్లాండ్‌తో లీడ్స్‌లోని హెడింగ్లీ మైదానంలో జరుగుతున్న మొదటి టెస్ట్ మూడవ రోజున, పంత్ ఓలీ పోప్ క్యాచ్ పట్టుకున్న వెంటనే ఒక ప్రత్యేక క్లబ్‌లో చేరాడు. పోప్ క్యాచ్ పట్టుకున్న వెంటనే పంత్ తన టెస్ట్ కెరీర్‌లో 150వ క్యాచ్ పూర్తి చేశాడు.ఇప్పుడు రిషబ్ పంత్ భారతదేశం తరపున టెస్ట్ క్రికెట్‌లో 150 క్యాచ్‌లు పూర్తి చేసిన మూడో వికెట్ కీపర్ అయ్యాడు. అతని కంటే ముందు, మాజీ దిగ్గజ ఆటగాడు %మీా% ధోని, సయ్యద్ కిర్మాణి ఈ ఘనత సాధించారు. ఈ క్యాచ్‌తో, పంత్ భారతదేశం తరపున వికెట్ కీపర్‌గా మొత్తం 151 క్యాచ్‌లు, 15 స్టంపింగ్‌లతో సహా 166 మంది బ్యాట్స్‌మెన్‌లను అవుట్ చేశాడు. మూడో రోజున ఇంగ్లాండ్ జట్టు తమ ఇన్నింగ్స్‌ను 209/3 తొ మొదలు పెట్టింది. ఇంగ్లీష్ జట్టు తరపున, వారి బ్యాట్స్‌మన్ ఓలీ పోప్, హ్యారీ బ్రూక్ క్రీజులో ఉంటూ భారీ భాగస్వామ్యం నమోదు చేశారు. ఫాస్ట్ బౌలర్ ప్రసిద్ధ్ కృష్ణ ఓలీ పోప్‌కు ఆఫ్ స్టంప్ వెలుపల వైడ్ బంతిని విసిరిన వెంటనే, పోప్ దానిపై కట్ షాట్ ఆడాడు. అంతే బంతి ఓలీ బ్యాట్ అంచున తగిలి నేరుగా రిషబ్ పంత్ చేతుల్లోకి వెళ్లింది. పోప్ 137 బంతుల్లో 14 ఫోర్ల సహాయంతో 106 పరుగులు చేసి అవుట్ అయ్యాడు.ఈ వికెట్‌తో, రిషబ్ పంత్ టెస్ట్ క్రికెట్‌లో 150 క్యాచ్‌లు పూర్తి చేశాడు. ఈ ఘనత సాధించిన భారతదేశం తరపున మూడో వికెట్ కీపర్‌గా నిలిచాడు. ఈ మ్యాచ్ మొదటి ఇన్నింగ్స్‌లో రిషబ్ పంత్ బ్యాట్‌తో కూడా అద్భుత ప్రదర్శన చేశాడు. అతను కేవలం 178 బంతుల్లో 134 పరుగులు చేశాడు, ఇందులో 12 ఫోర్లు, 6 సిక్సర్లు ఉన్నాయి. ఇది అతని టెస్ట్ కెరీర్‌లో ఏడో సెంచరీ. పంత్ ఇప్పుడు భారతదేశం తరపున టెస్ట్ క్రికెట్‌లో అత్యధిక సెంచరీలు సాధించిన వికెట్ కీపర్ కూడా అయ్యాడు. పంత్ తన ఇన్నింగ్స్‌లో మరో రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. ఈ అద్భుతమైన సెంచరీ కారణంగా, పంత్ టెస్ట్ క్రికెట్‌లో ఆసియాలో అత్యంత వేగంగా 3000 పరుగులు చేసిన వికెట్ కీపర్‌గా నిలిచాడు. రిషబ్ పంత్ కేవలం 40 టెస్ట్ మ్యాచ్‌లు ఆడి ఈ ఘనత సాధించాడు. 3వ రోజు వర్షం కారణంగా ఆటకు అంతరాయం ఏర్పడింది. దీంతో ఆట త్వరగా ముగిసింది. ఆట ముగిసే సమయానికి భారత్ తన రెండో ఇన్నింగ్స్‌లో 2 వికెట్లకు 90 పరుగులు చేసి, ఇంగ్లాండ్‌పై 96 పరుగుల ఆధిక్యంలో ఉంది. కెఎల్ రాహుల్ 47 పరుగులతో కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ 6 పరుగులతో క్రీజ్‌లో ఉన్నారు. ఈ మ్యాచ్‌లో ఇంగ్లాండ్ జట్టు టాస్ గెలిచి ఇండియాకు బ్యాటింగ్ అవకాశాన్ని ఇచ్చింది. దీంతో భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 471 పరుగుల స్కోరు చేసింది. మొదటి ఇన్నింగ్స్‌లో యశస్వి జైస్వాల్, శుభ్‌మాన్ గిల్, రిషబ్ పంత్ సెంచరీలు చేశారు. దీనికి సమాధానంగా, ఇంగ్లాండ్ జట్టు 465 పరుగులు చేసి ఆలౌట్ అయింది. ఓల్లీ పోప్ అద్భుతమైన సెంచరీ సాధించగా, హ్యారీ బ్రూక్ 99 పరుగులు చేశాడు. భారత జట్టు బౌలర్లలో జస్ప్రీత్ బుమ్రా మరోసారి 5 వికెట్లు పడగొట్టాడు. ప్రసిద్ధ్ కృష్ణ 3 వికెట్లు పడగొట్టగా, మొహమ్మద్ సిరాజ్ 2 వికెట్లు తీసుకున్నాడు. రెండో ఇన్నింగ్స్‌లో 6 పరుగుల ఆధిక్యంతో బ్యాటింగ్‌కు దిగిన భారత్, యశస్వి జైస్వాల్‌ను కేవలం 4 పరుగులకే బ్రైడాన్ కార్సే చేతిలో అవుట్ అయ్యాడు. ఆ తర్వాత కెఎల్ రాహుల్, సాయి సుదర్శన్ రెండో వికెట్‌కు 66 పరుగులు జోడించి ఇన్నింగ్స్ చక్కదిద్దారు. బెన్ స్టోక్స్ సుదర్శన్‌ను 30 పరుగుల వద్ద అవుట్ చేయడంతో ఈ భాగస్వామ్యాన్ని విచ్ఛిన్నం చేశాడు.అర్ధ సెంచరీకి చేరువలో ఉన్న కెఎల్ రాహుల్ శుభ్‌మన్ గిల్‌తో కలిసి 4వ రోజు ఆధిక్యాన్ని నిర్మించాలని చూస్తున్నాడు.

# బుమ్రాపై దినేశ్ కార్తీక్ ప్రశంసలు

**అక్షిత ప్రతినిధి :**

ఇంగ్లాండ్?తో టెస్ట్?లో 5వికెట్లు తీసిన జస్ప్రీత్ బుమ్రాపై ప్రశంసల వర్షం కురిపించాడు టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ దినేశ్ కార్తీక్. కోహినూర్ వజ్రంలా బుమ్రా విలువైనవాడని కొనియాడాడు. ఫార్మాట్లకు అతీతంగా బుమ్రా మ్యాచ్ విన్నింగ్ ప్రదర్శనలు, బౌలింగ్‌లో నిలకడపైనా ప్రశంసించాడు. అలాగే టెస్ట్ క్రికెట్‌లో 200 కంటే ఎక్కువ వికెట్లు తీసుకున్న బౌలర్లందరి కంటే బుమ్రా యావరేజ్ బాగుంటుందని కొనియాడాడు. ఓ క్రీడా ఛానల్?కు ఇచ్చిన ఇంటర్వ్యూలో దినేశ్ కార్తీక్ ఈ వ్యాఖ్యలు చేశాడు.బుమ్రా కోహినూర్‌లా విలువైనవాడు. అన్ని ఫార్మాట్లలో అతడి ఇంపార్టెన్స్? ఏంటో జనాలు ఇప్పటికే గుర్తించారు. ఏ ఫార్మాట్ అయినా, ఏ బంతి అయినా అతడు తన సత్తా చాటుతాడు. అన్నింటి కంటే ముఖ్యంగా బుమ్రా ముందుగానే బ్యాటర్ మనసును చదివేస్తాడు. తర్వాత ఏ షాట్ ఆడబోతున్నాడో ఊహించి అందుకు అనుగుణంగా తన బంతులను సంధిస్తాడు. టెస్ట్ క్రికెట్‌లో 200కు పైగా వికెట్లు తీసుకున్న బౌలర్లలందరి కన్నా బుమ్రాకే మంచి సగటు ఉంది. అతడు ఎంత ప్రత్యేకమో ఇదే మనకు చెబుతుందన్నారు. అంతకుముందు బుమ్రా అద్భుత ప్రదర్శనలతో తొలి ఇన్నింగ్స్‌లో ఇంగ్లాండ్ 465 పరుగులకు ఆలౌట్ అయింది. బుమ్రా 82 పరుగులు ఇచ్చి 5 వికెట్లు తీశాడు. టెస్ట్ క్రికెట్‌లో అతడికిది 14వ, విదేశాల్లో 12వ అయిదో వికెట్ ప్రదర్శన. ఫలితంగా లీడ్‌లోకి వెళ్లకుండా ఇంగ్లాండ్‌ను ఆలౌట్ చేయడంలోనూ బుమ్రా కీలకపాత్ర పోషించాడు. బౌలింగ్‌లో అతడి టెస్ట్ సగటు 19.3 కాగా, ఈ ఫార్మాట్ చరిత్రలో 200 లేదా అంతకంటే ఎక్కువ వికెట్లు తీసిన 86 మంది బౌలర్లలో ఇదే అత్యుత్తమం. మరోవైపు తొలి ఇన్నింగ్స్‌లో శార్దూల్ ఠాకూర్ కేవలం ఆరు ఓవర్లు మాత్రమే బౌలింగ్ వేయడంపైనా దినేశ్ కార్తీక్ మాట్లాడాడు. జట్టులోకి తీసుకున్నప్పుడు ఠాకూర్?కు మరిన్ని ఓవర్లు బౌలింగ్ వేసే ఛాన్స్? ఇవ్వాల్సిందని కెప్టెన్ శుభ్‌మన్ గిల్, కోచ్ గౌతమ్ గంభీర్‌కు సూచించాడు. శార్దూల్ బౌలింగ్ మీద నమ్మకం లేనప్పుడు అతణ్ని జట్టులోకి తీసుకోవడం అర్ధరహితమని దినేశ్ కార్తీక్ అభిప్రాయపడ్డాడు. అయితే, ఇప్పటి వరకు ఈ మ్యాచ్‌లో శార్దూల్ అటు బ్యాట్‌తో కానీ, ఇటు బాల్‌తో కానీ రాణించలేకపోయాడు. భారత్ తొలి ఇన్నింగ్స్‌లో అతడు 8 బంతులు ఎదుర్కొని కేవలం 1 పరుగు మాత్రమే చేయగా, ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌లో 6 ఓవర్లు బౌలింగ్ వేసి 38 పరుగులు ఇచ్చాడు.


# మైక్రోసాఫ్ట్‌లో మరో రౌండ్ లేఆఫ్స్..

## వేలాది మందిపై ప్రభావం..!

**అక్షిత ప్రతినిధి :**

ఆర్థిక అస్థిరత, పెరుగుతున్న కృత్రిమ మేధ (ఏఐ) వినియోగం వల్ల టెక్ ఇండస్ట్రీలో ఉద్యోగాల కోతలు కొనసాగుతున్నాయి. మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్ లాంటి దిగ్గజ కంపెనీలు వందల మంది ఉద్యోగులను ఇంటికి పంపాయి. ఈ సంవత్సరంలో ఇప్పటివరకు 130 కంపెనీలు కలిసి 61 వేల మంది ఉద్యోగులను తొలగించాయి.ఇక ప్రముఖ టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ ఇప్పటికే వేలాది మంది ఉద్యోగులను తొలగించిన విషయం తెలిసిందే. తాజాగా మరో రౌండ్ లేఆఫ్స్‌కు సిద్ధమైనట్లు తెలుస్తోంది. 2025 ఆర్థిక సంవత్సరం ముగింపు దశకు చేరుకుంటున్న తరుణంలో మైక్రోసాఫ్ట్ మరోసారి ఉద్యోగుల కోతకు సిద్ధమైనట్లు బ్లూమ్‌బర్గ్ నివేదించింది. కంపెనీ పునర్నిర్మాణంలో భాగంగా వేలాది మందిపై వేటు వేయనున్నట్లు తెలిపింది. తాజా రౌండ్ సేల్స్ విభాగంలో ఉండనున్నట్లు సంస్థ అధికారులను ఊటంకిస్తూ బ్లూమ్‌బర్గ్ వెల్లడించింది. అయితే, ఈ లేఆఫ్స్‌పై మైక్రోసాఫ్ట్ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటనా వెలువడలేదు.కాగా, మైక్రోసాఫ్ట్ ఈ ఏడాది మే నెల మధ్యలో వేలాది మంది ఉద్యోగులను తొలగించిన విషయం తెలిసిందే. తమ సిబ్బందిలో మూడు శాతం మందికి లేఆఫ్‌లు ఇచ్చింది. అంటే దాదాపు 6వేల మందిని తొలగించింది.

2023లో 10 వేలమందికి ఉద్వాసన పలికిన అనంతరం ఇదే రెండో అతిపెద్ద తొలగింపు. మేనేజ్‌మెంట్ స్థాయిలను తగ్గించడం, సంస్థ కార్యకలాపాలను క్రమబద్ధీకరించడమే ముఖ్య లక్ష్యమని సంస్థ ప్రతినిధి ఒకరు చెప్పారు. ఇక ఈ ఏడాది జనవరిలో కూడా పనితీరు ఆధారంగా కొంతమందిని సంస్థ తొలగించిన విషయం తెలిసిందే. ఈనెల ఆరంభంలో కూడా పలువురిపై సంస్థ వేటు వేసింది. డైనమిక్ మార్కెట్‌లో పోటీదారుగా నిలవడానికి, కంపెనీ పునర్ నిర్మాణ లక్ష్యాన్ని చేరుకోవడానికి కోతలు తప్పడం లేదని మైక్రోసాఫ్ట్ పేర్కొంది. 'మార్కెట్‌లో పైచేయి సాధించేలా సంస్థను ఉత్తమంగా ఉంచేందుకు అవసరమైన సంస్థాగత మార్పులను అమలు చేస్తున్నాం' అని మైక్రోసాఫ్ట్ తెలిపింది.




www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక

# బిజినెస్..

# సింగరేణి తొలి పంప్డ్‌స్టోరేజీ పవర్‌ప్లాంట్

## రామగుండంలో ఏర్పాటు చేస్తున్న సంస్థ

**హైదరాబాద్,**

వ్యాపార విస్తరణలో భాగంగా పెద్ద ఎత్తున విద్యుత్తు ప్లాంట్లను నెలకొల్పుతున్న సింగరేణి సంస్థ తాజాగా రాష్ట్రంలోనే తొలి పంప్డ్ స్టోరేజీ విద్యుత్తు ప్లాంట్‌ను ఏర్పాటు చేయడానికి సిద్ధమైంది. రామగుండం –1 ఏరియాలోని మేడిపల్లి ఓపెన్‌కాస్ట్‌లో తొలి పంప్డ్ స్టోరేజీ ప్లాంట్‌ను నెలకొల్పనున్నట్లు సింగరేణి సీఎండీ ఎన్ బలరామ్ శనివారం ప్రకటించారు. ఇప్పటికే ప్రాథమిక అధ్యయనం పూరత్యందని, డీపీఆర్ రూపొందించే బాధ్యతలను వ్యాప్కోస్ లిమిటెడ్ సంస్థకు అప్పగించినట్లు ఆయన తెలిపారు.జియోలాజికల్, జియో టెక్నికల్, హైడ్రాలజీ అధ్యయనాలు, సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్ డిజైన్లు, పర్యావరణ సంబంధ అంశాలు రక్షణ చర్యలపై అధ్యయనం జరిపి డీపీఆర్‌ను రూపొందిస్తామన్నారు. మేడిపల్లి ఓపెన్‌కాస్టు మూసివేయగా, ఈ ప్లాంట్ ఏర్పాటుతో తిరిగి వినియోగంలోకి తీసుకురాన్నట్లు సీఎండీ వెల్లడించారు. రూ.3 వేల కోట్లతో ఈ ప్లాంట్‌ను ఏర్పాటు చేయనుండగా, 40 ఏండ్ల పాటు 500 మెగావాట్ల విద్యుత్తును ఈ ప్లాంట్ నుంచి ఉత్పత్తి చేస్తామన్నారు.

**ఉత్పత్తి ఇలా..**

పంప్డ్‌స్టోరేజీ అనేది ఒక రకంగా జల విద్యుత్తు ప్లాంటే. అయితే జల విద్యుత్తు కేంద్రాల్లో నీటి ప్రవాహం సహజంగా ఉంటుంది. కానీ పంప్డ్ స్టోరేజీని నీటిని కింది నుంచి పైకి పంపింగ్ చేసి, కిందికి వదిలి విద్యుత్తును ఉత్పత్తి చేస్తారు. అంటే సంపులో నీటిని నిల్వచేయడం, పైకి పంపింగ్ చేయడం, తిరిగి కిందికి వదలడంతో దానిద్వారా విద్యుత్తు ఉత్పత్తి కానున్నది.

# యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

## -ఖమ్మం పోలీస్ కమిషనర్

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**



యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు.అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కారించుకొని నగరంలోని రిక్కబజార్ విద్యార్థులకు నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ ముఖ్యతిదిగా పాల్గోని స్కూల్ అవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సరదా కోసం మొదలైన అలవాటు మత్తులోకి నెడుతోందని గతంలో సిగరెట్ మద్యంతో సరిపెట్టుకునే యువత ఇప్పుడు నిషా కోసం గంజాయి మాదకద్రవ్యాల బారినపడి మత్తుకు బానిసలవుతున్నారని అన్నారు. సమాజంలోని మాదకద్రవ్యాల ముప్పును అంతం చేసే లక్ష్యంలో యువత భాగస్వామ్యం కావాలని అన్నారు.మాదక ద్రవ్యాల వినియోగం అక్రమ రవాణా నిర్మూలన కోసం నషాముక్త్ భారత్ అభియాన్ ద్వారా ప్రత్యేక చర్యలు తీసుకుం టుందన్నారు. గంజాయి డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలకు నేటి యువత బానిసలై తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. యువత మాధకద్రవ్యాల బారిన పడకుండా ఉండేలా అన్ని పాఠశాలలు కళాశాలల్లో మాదకద్రవ్యాల వినియోగం కారణంగా కలిగే దుష్ప్రభావాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు .మాదకద్రవ్యాల బానిసలై విముక్తిపొందిన వారితో మాదకద్రవ్యాల దుష్ప్రభావాలను గురించి తెలియజేసినట్లైతే యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా రక్షించవచ్చన్నారు. యువత మాదకద్రవ్యాల వైపు మల్లించకుండా ప్రకృతి వైపు మళ్ళిస్తే నాటిన ప్రతి మొక్క మన భవిష్యత్తుకు బాటాలు వెస్తాయని గుర్తుచేశారు. ఎవరైనా చెడు వ్యసనాలకి మారినట్లయితే తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్ బ్యూరో టోల్ ఫ్రీ నెంబర్ 1908 డయల్ 100 కానీ మీకు దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఏసీపీ ఏసిపి రమణమూర్తి టూ టౌన్ సీఐ బాలకృష్ణ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విశాంత మండల విద్యాశాఖ అధికారి శైలజ లక్ష్మీ పాఠశాల ఉపాధ్యాయులు కట్టా శేఖర్ రావు సుజాత ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహ పోస్టర్ ఆవిష్కరణ



**అడ్డగూడూరు, అక్షిత ప్రతినిధి :**

భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ పోస్టర్ను అడ్డగూడూరు మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఆవిష్కరించారు. మండల పరిధిలోని చౌళ్ల రామారం గ్రామంలో 25 /06 /2025 బుధవారం రోజున అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విగ్రహ ఆవిష్కర్త పద్మశ్రీ మందకృష్ణ మాదిగ హాజరై అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తారని ఎమ్మార్పీఎస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి అంబేద్కర్ వాదులు,సబండ వర్గాలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బాకీ సుధీర్, మందుల కిరణ్, తలపాక మహేష్, కందుల ప్రశాంత్, బోడ యాదగిరి, కడియం సంజీవ, బాలెంల బాబురావు, సోమయ్య వీరయ్య, రాములు, రణధీర్ తదితరులు పాల్గొన్నారు.

# టీడబ్ల్యూజేఎఫ్ మండల అధ్యక్షుడిగా జంగిలి సాయిబాబా ఎన్నిక...!

### జర్నలిస్టుల హక్కుల కోసం పోరాటం చేస్తాం...!!

### టీజేఎఫ్ జిల్లా అధ్యక్షులు నీల నరేష్ బాబు...!!!

### రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వల్లాల జగన్...!!!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండల తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అడహక్ కమిటీ అధ్యక్షులుగా జంగిలి సాయిబాబాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం బచ్చన్నపేట మండల కేంద్రంలోని శ్రీ నిధి గార్డెన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వల్లాల జగన్, జిల్లా అధ్యక్షులు నీల నరేష్ బాబు, జిల్లా కార్యదర్శి చింతకింది కృష్ణమూర్తి, జిల్లా కోశాధికారి కూచన సుప్రీం, జిల్లా ఉపాధ్యక్షులు చింతల మధు కృష్ణ ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు.అనంతరం జగన్ మాట్లాడుతూ... పాత్రికేయుల సమస్యలపై నిరంతరం పోరాటం చేసే సంగం..టీడబ్ల్యూజేఎఫ్ అని అన్నారు. అదేవిధంగా నరేష్ బాబు మాట్లాడుతూ... జర్నలిస్ట్ లు అందరూ ఐక్యంగా ఉండాలని, సమస్యల పరిష్కారానికి



సమిష్టిగా పనిచేయాలని అన్నారు. ఈ అడహక్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా చింతల రాజిరెడ్డి, గౌరవాధ్యక్షులుగా వనమైన వెంకటేష్ గౌడ్, ఉపాధ్యక్షులుగా కోడూరి కార్తీక్, పులి రాజు, కోశాధికారిగా మినుకూరి లక్ష్మణ్ రెడ్డి, సహాయ కార్యదర్శులుగా నీల పవన్, అల్వాల రాజు, కార్యవర్గ సభ్యులుగా వెంకన్న, ఇజ్జగిరి కరుణాకర్, కర్రె సంపత్, సిరిపాటిఅరుణ్ కుమార్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మంగ శంకర్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయితో పట్టుబడ్డ వ్యక్తి అరెస్ట్

## డీసీపీ కోటిరెడ్డి..

**మేడ్చల్,అక్షిత బ్యూరో :**





గంజాయితో పట్టుబడ్డ వ్యక్తిని అరెస్టు చేసిన పోలీసులు.లక్షల రూపాయల విలువ చేసే గంజాయిని నిందితులు రాష్ట్రాలను దాటించే ప్రయత్నం చేస్తుండగా చాకచక్యంగా వ్యవహరిస్తున్న పోలీస్ లు నిందితులను కటకటాల వెనక్కు నెడుతున్న సంఘటనలు నిత్యం జరుగుతున్న నిందితుల తీరు మారడంలేదు,దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో సుమారు 45 లక్షల విలువచేసే గంజాయిని తరలిస్తుండగా విశ్వసనీయ సమాచారంతో మేడ్చెల్ ఎస్ ఓ టి పోలీస్ లు,దుండిగల్ పోలీస్ లు సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించి నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు,సోమవారం దుండిగల్ పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మేడ్చెల్ డిసిపి ఎన్. కోటిరెడ్డి వివరాలు వెల్లడించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 22న విశాఖపట్నం నుండి హైదరాబాద్ మీదుగా హర్యానా రాష్ట్రానికి అక్రమంగా గంజాయి తరలిస్తున్నారన్న విశ్వసనీయ సమాచారంతో దుండిగల్ ఓ ఆర్ ఆర్ ఏక్సిట్.5 దగ్గర తనిఖీలు నిర్వహించామన్నారు,సాయంత్రం 4.30 గంటల ప్రాంతంలోఎపి40డిఎం8365 టాటా సెక్సాస్ కారులో నిషేధిత గంజాయిని తరలిస్తున్నట్లు గుర్తించి కర్ణాటక రాష్ట్రం గుల్బర్గా జిల్లా,సేవాలాల్ మందిర్ ప్రాంతానికి చెందిన సాగర్ పవార్(23) ని అరెస్ట్ చేసి విచారించగా నేరం ఒప్పుకున్నట్లు తెలిపాడు,సెల్ నంబర్లు మారుస్తూ,గంజాయిని ఒక వాహనం నుండి మరో వాహనానికి మారుస్తూ వినూత్న రీతిలో తరలిస్తున్నట్లు తెలిపాడు,43 ప్యాకెట్లలో 120.17 కేజీల 45 లక్ష్యల విలువచేసే గంజాయిని,టాటా నెక్సా వాహనం,5 సెల్ ఫోన్ లు సీజ్ చేసినట్లు తెలిపాడు,మరో నలుగురు నిందితులు దేవరాజ్,భజరంగ్,హనుమంతు పవార్,రాజకుమార్ లు పరారీ లో ఉన్నట్లు తెలిపాడు.చాకక్యంగా వ్యవహరించిన పోలీస్ లను ఆయన అభినందించాడు.

# పదవ తరగతి ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను బహుకరించిన చల్ల రగోతం రెడ్డి



**నర్సంపేట అక్షిత ప్రతినిధి :**

నెక్కొండ పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 2024 -25 10వ తరగతి చదివి ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు నెక్కొండ పట్టణానికి చెందిన చల్లా రగోతం రెడ్డి, వారి తల్లిదండ్రులు యశోద, వీరయ్య, సహోదరుడు శ్రీనివాస్ రెడ్డి, ల జ్ఞాపకార్థంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థి విద్యార్థులను చల్ల రగోతం రెడ్డి, చేతుల మీదుగా సన్మానించి బాహుబలించారు, ప్రథమ బహుమతిగా సరస్వతి 5000 రూపాయలు, ద్వితీయ బహుమతి చరణ్ 3000 రూపాయలు, తృతీయ బహుమతి రాకేష్ 2000 రూ లను అందించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగారావు, మరియు పాఠశాల ఉపాధ్యాయులు లక్ష్మణ్,మాట్లాడుతూ, మా పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను రోగోతం రెడ్డి, విమానించి బహుకరించి ప్రోత్సహించడం చాలా సంతోషకరమని ప్రభుత్వ పాఠశాలలో రోజురోజుకు పిల్లల నమోదు శాతం తగ్గుతూ వస్తున్నది కావున గ్రామస్తులందరూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదును పెంచే విధంగా కృషి చేయాలని ప్రతి తల్లిదండ్రులు సూచించారు. అనంతరం, రగోతం రెడ్డి, మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఇదే విధంగా విద్యార్థులకు పరీక్ష సామాగ్రి మరియు పదవ తరగతి ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతి ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు. విద్యార్థులు. తల్లిదండ్రులు. నేతుల సారంగపాణి. తాళ్లపల్లి భాస్కర్. జన్ను రవి. కక్కర్ల నాగయ్య.రామారపు విజయ్. మరియు దొంగల ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# పత్తి పంటలో రసం పీల్చే పురుగుల నివారణ చర్యలు

**వ్యవసాయ విస్తరణ అధికారి భరత్ కుమార్**

**నాగర్ కర్నూలు జూన్ 23 ( అక్షిత ప్రతినిధి)**



లింగాల మండలం పరిధిలో సురాపూర్ శివారు లో సాగు చేసిన పత్తి పంటను సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి ఎం.భరత్ కుమార్ సందర్శించి సూచనలు ఇవ్వటం జరిగింది... పత్తిలో రసం పీల్చే పురుగుల ఉధృతి ఉన్నందున ఇమిడాక్లోప్రిడ్ ది50 మిల్లీ లీటర్లు ఎకరానికి 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలి అని...లిపోషకాల లోపం రాకుండా 19 ది19 ది19 = 1 కిలో ఎకరానికి 10 రోజుల వ్యవధిలో 2 సార్లు పిచికారి చేసుకోవాలి అని సూచించడం జరిగింది.లిభూమిలో అధిక తేమ ఉన్నప్పుడు వేరుకుళ్ళు తెగులు ఆశిస్తుంది అని దానికి గాను కిలో విత్తనానికి 2 గ్రా కార్బెండాజిమ్ లేదా 10 గ్రా ట్రైకోడెర్మా విరిడే తో చేసుకోవాలని అలానే కాపర్ ఆక్సి క్లోరైడ్ 3 గ్రా లీటర్ నీటిలో కలిపి తెగులు సోకిన మొక్కల మొదళ్ళ చుట్టూ నేల పై తడుపుకోవాలి అని సూచించడం జరిగింది.లికార్యక్రమంలో భాగంగా వ్యవసాయ విస్తరణ అధికారి ఎం. భరత్ కుమార్, రైతులు వట్టేపు వెంకటేష్, బాలస్వామి, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

## ఆష్రా ముబారకా మొహర్రం సమ్మేళనంలో పాల్గొనడానికి సయ్యద్నా ముఫాద్దల్ సైపుద్దీన్ చెన్నై నగరానికి చేరిక..

**, శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి**

నగరంలో నిర్వహించే మొహరం సమ్మేళనాలలో పాల్గొనటానికి ప్రపంచవ్యాప్తంగా 43,000 మంది దావూదీ బోహ్రాలు తరలివచ్చారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న దావూదీ బోహ్రా ముస్లింల సమాజం 53వ నేత సయ్యద్నా ముఫాద్దల్ సైపుద్దీన్ జూన్ 23న ముంబై నుండీ చెన్నై నగరానికి విచ్చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. పెరంబూరు రైల్వే రైల్వే స్టేషన్ వద్ద ప్రభుత్వ ఉన్నతాధికారులు, దావూదీ బోహ్రా కు రాష్ట్ర హిందూ దేవాదాయా శాఖ, చెన్నై మెట్రోపాలిటన్ డెవలప్ మెంట్ అథారిటి ఇంచార్జి మంత్రి పి కే. శేఖర్ బాబు, సీనియర్ సభ్యులందరూ స్వాగతం పలికనట్లు తెలిపారు. స్థానిక దావూదీ బోహ్రా సమాజం ఆహ్వానం మేరకు సయ్యద్నా సైఫుద్దీన్, అష్రా ముబారకా వచ్చే నెల 2 వ తేదీ నుండీ 10 వ తేదీ వరకు నిర్వహించే %-%వార్షిక ముహర్రం సమ్మేళనంలో పాల్గొనేందుకు విచ్చేసిన తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ తరపున ఈ సమ్మేళనాన్ని నిర్వహించడానికి చెన్నై నగరాన్ని ఎంచుకోవాలని లోక్‌సభలో డీఎంకే ఉప నాయకుడు, ఎంపీ దయానిధి మారన్, సయ్యద్‌కు ప్రత్యేక ఆహ్వానం పంపారు.ఈ సందర్భంగా చెన్నైలోని కమ్యూనిటీ ఔట్రీచ్ కోఆర్డినేటర్ అలియాస్గర్ షకీం మాట్లాడుతూ "మేము చాలా అదృష్టవంతులుగా భావిస్తున్నామని, ఈ



సంవత్సరం మా నగరంలో అష్రా ముబారకా సమ్మేళనాలను నిర్వహించాలన్న మా ఆహ్వానాన్ని ఆయన అంగీకరించినందుకు సంతోషిస్తున్నామని తెలిపారు.

# రైతులతో సీఎం రేవంత్ రెడ్డి ముఖాముఖి

**జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బి.వెంకటేష్**

**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి :**

వానాకాలం 2025 కి సంబంధించి పంట సాగు కై పెట్టుబడి సాయాన్ని రైతు భరోసా పథకం ద్వారా నిధులను విజయవంతంగా రైతుల ఖాతాలో జమ చేసిన సందర్భంగా ( జూన్ 24) న సాయంత్రం 6 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, హైదరాబాద్ సచివాలయం వద్ద రైతు సదస్సు నిర్వహిస్తున్నట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బి.వెంకటేష్ తెలిపారు. ఈ సదస్సులో ముఖ్యమంత్రి తో పాటు,మంత్రులు పాల్గొంటారు.ఈ కార్యక్రమాన్ని జిల్లాలో రైతు నేస్తం రైతు వేదికల ద్వారా ప్రత్యక్ష ప్రసారం కు ఏర్పాట్లు చేసినట్లు,ప్రజా ప్రతినిధులు,అధికారులు హాజరు కానున్నట్లు తెలిపారునుండి రైతులతో ముఖాముఖి నిర్వహించనున్నట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బి.వెంకటేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు,ఈ కార్యక్రమాన్ని జిల్లాలోనీ (48) రైతు వేదికలలో పండుగ వాతావరణం లో నిర్వహించేందుకు ప్రతి రైతు వేదిక వద్ద అందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు డిఏఓ పేర్కొన్నారు,ప్రత్యేకంగా నోడల్ ఆఫీసర్ గా మండల స్థాయి అధికారులు నియమించినట్లు తెలిపారుఅన్నదాత కు అండగా ఖరీఫ్ పంటలకు ఆర్థిక భరోసాదేశానికి వెన్నెముక అయిన రైతన్నను ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రభుత్వం ప్రారంభించిన రైతు భరోసా పథకం ద్వారా జిల్లా లో ఇప్పటివరకు 2,08,200 మంది రైతులు లబ్ధి పొందారని జిల్లా వ్యవసాయ అధికారి బి.వెంకటేష్ తెలిపారు రైతులకు వానాకాలం పంట సాగులో



పెట్టుబడి అవసరాలను తీర్చేందుకు రాష్ట ప్రభుత్వం మద్దతుగా నిలుస్తూ రైతు భరోసా పథకం ద్వారా అన్నదాతల బ్యాంక్ ఖాతాల్లో ఆర్థిక సహాయం ప్రభుత్వం జను చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో వానాకాలం 2025 రైతు భరోసాలో భాగంగా పంట పెట్టుబడి సాయం కింద 2,08,200 మంది రైతులకు గాను. 229 కోట్ల 65 లక్షల 50 వేల 566 రూ.లు నిధులు నేరుగా రైతుల ఖాతాలో జమ కావడం జరిగిందని ఆయన తెలిపారు

జిల్లాలో ఈ వానాకాలం సీజన్లో 2,00,000 ఎకరాల్లో వరి, 85,000 ఎకరాల్లో పత్తి, 30,000 ఎకరాల్లో మొక్క జొన్న, 10,000 ఎకరాల్లో కందులు తదితర వంటలు కలిపి మొత్తం 3,68,000 ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేసేందుకు రైతులు సమాయాత్తమవుతున్నారని తెలిపారు. అందుకోసం 38,787 మెట్రిక్ టన్నుల యూరియాను విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. నకిలీ విత్తనాలు అమ్మకుండా ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తూ పర్యవేక్షణ చేస్తున్నామన్నారు.

**రైతన్నల హర్షంరైతు భరోసా పడింది.. రుణమాఫీ అయింది..**

గండీడ్ మండలం, జంగం రెడ్డి గ్రామానికి చెందిన శ్రీ కొండారెడ్డి గారికి 5 ఎకరాల 13 గుంటల భూమి ఉండగా 31,950/- రూపాయలు రైతు భరోసా కింద ప్రభుత్వం తనకు సహాయం చేసిందని, వానాకాలం పంట పెట్టుబడికి ఈ సాయం ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. రైతుల పక్షాన నిలబడు తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దన్యవాదాలు తెలిపారు.

**ఎరువులు, విత్తనాలకు వాడుతాము...**

అడ్డాకల్ మండలం, కన్మనూర్ గ్రామానికి చెందిన శ్రీ అగ్గి రాములు అనే రైతుకి 6 ఎకరాల భూమి ఉండగా పెట్టుబడి సాయం కింద 36,000 రూపాయలు జమ అయ్యాయి, సమయానికి ఎరువులు, విత్తనాలు కొనుకునేందుకు ఈ డబ్బులు ఉపయోగ పడతాయని సంతోషం వ్యక్తం చేసి ప్రభుత్వనికి కృతజ్ఞతలు తెలిపారు.

# అనంతగిరి మండల కేంద్రంలో పలు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

**అక్షిత న్యూస్ అనంతగిరి**




సూర్యాపేట జిల్లా అనంతగిరి మండల కేంద్రంలో పలు కార్యక్రమంలో పాల్గొన్న కోదాడ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి శాంతినగర్ గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం నందు ఇటీవల కాలంలో గ్రామస్తుల అందరి సహకారంతో రెండు లక్షల 70 వేల రూపాయలతో 18 సీసీ కెమెరాలను ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే చేతుల మీదగా ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మాట్లాడుతూ గ్రామస్తులు మంచి ఆలోచనతో ఐక్యతగా ఇలాంటి పనులు చేయటానికి సహకరించుకోవడం చాలా చెప్పుకోదగ్గ గొప్ప విషయమని అన్నారు అదే రీతిగా గ్రామంలో దొంగతనాలు జరిగిన ప్రమాదవశాత్తు ఏమన్నా జరిగిన సీసీ కెమెరాల ద్వారా తెలుసుకోవచ్చని అన్నారు గ్రామస్తులు ఇలాంటి మంచి పనులు మరెన్నో చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో కోదాడ రూలర్ సీఐ రజిత రెడ్డి, అనంతగిరి ఎస్ఐ నవీన్ కుమార్, సూర్యాపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు చింతకుంట్ల లక్ష్మీ నారాయణ రెడ్డి, శాంతినగర్ మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి, గోపాల్ రెడ్డి, బుర్ర పుల్లారెడ్డి, మాజీ ఎంపీపీ సుందూరి వెంకటేశ్వర్లు, భద్రారెడ్డి, బాబు నాయక్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొని మరియు జడ్.పి.హెచ్.ఎస్ హై స్కూల్ లో బుర్ర ప్రమోద్ రెడ్డి పుట్టినరోజు కార్యక్రమంలో పాల్గొని కేక్ కట్ చేసి వారికి శుభాకాంక్షలు తెలిపి విద్యార్థులకు బ్యాగులను పంపిణీ చేశారు గొండ్రియాల గ్రామంలో నూతన వధూవరులు కలకొండ నరేష్%ఢ ఆశీర్వదించటం జరిగింది

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com










# మరోసారి దీపికా పదుకొణేని టార్గెట్ చేసిన సందీప్ రెడ్డి వంగా..

టాలెంటెడ్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా ఈ మధ్య తెగ వార్తలలో నిలుస్తున్నారు. ముఖ్యంగా స్పిరిట్ మూవీ విషయంలో దీపికాతో నెలకొన్న వివాదం వలన సందీప్ రెడ్డి ఛాన్స్ దొరికిన ప్రతిసారి ఆమెని టార్గెట్ చేస్తూనే ఉన్నారు. స్పిరిట్ కోసం దీపికా పదుకొణేని హీరోయిన్‌గా అనుకున్న సందీప్ రెడ్డి.. ఆ తర్వాత ఆమెను తీసేశారు. దీపిక పెట్టిన కండీషన్స్ నచ్చకే ఆమెకు సందీప్ గుడ్ బై చెప్పేశారని వార్తలొచ్చాయి. అంతేకాదు దీపిక స్థానంలోకి యానిమల్ బ్యూటీ త్రిప్తి డిమ్రీని ఎంపిక చేశారు. అయితే స్పిరిట్ స్టోరీని దీపికా లీక్ చేసిందని ఆమెతో పాటు ఆమె పీఆర్‌టీమ్‌పై కూడా సందీప్ రెడ్డి వంగా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.'అర్జున్ రెడ్డి', 'కబీర్ సింగ్', 'యానిమల్' చిత్రాలతో స్టార్ డైరెక్టర్ల లిస్టులోకి చేరిన సందీప్ రెడ్డి వంగా కేవలం తన డైరెక్షన్ తోనే కాదు తన ఆటిట్యూడ్, లైఫ్ స్టైల్ తోనూ కూడా వార్తలలో నిలుస్తుంటాడు. ఆయన తీసిన కబీర్ సింగ్ చిత్రం విడుదలై ఆరేళ్లు పూర్తి కావడంతో సోషల్ మీడియాలో ఓ పోస్ట్ పెట్టారు. కబీర్ సింగ్ చిత్రం షాహిద్ కపూర్, కియారా ప్రధాన పాత్రలలో రూపొంది సూపర్ హిట్ సాధించింది. అయితే తాజాగా సందీప్ రెడ్డి కేవలం కియారా ఫొటోని మాత్రమే షేర్ చేస్తూ.. సినిమాని ఇంత హిట్ చేసిన ప్రేక్షకులకి ధన్యవాదాలు తెలిపాడు.హీరో, హీరోయిన్స్ ఉన్న పోస్టర్ కాకుండా కేవలం కియారా అద్వాని మాత్రమే ఉన్న ఫొటో షేర్ చేయడం ఇప్పుడు చర్చకి దారి తీసింది. కియారాని పొగిడే క్రమంలోనే ఆమె సింగిల్ ఫొటో ఉన్న పోస్టర్‌ని షేర్ చేశాడని కొందరు ముచ్చటించుకుంటున్నారు. ఏది ఏమైన ఈ మధ్య దీపికా –సందీప్ మధ్య సాగుతున్న కోల్డ్ వార్ బీటౌన్‌లోను చర్చనీయాంశంగా మారింది.






## దళపతి బర్త్ డే సందర్భంగా సర్‌ప్రైజ్ వీడియో.

దళపతి విజయ్‌కి తమిళనాట ఎంత క్రేజ్ ఉందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. రజనీకాంత్ తర్వాత అంత మాస్ ఫాలోయింగ్ ఉన్న హీరో విజయ్. అయితే ఇప్పుడు రాజకీయాలలోకి విజయ్ వస్తున్న నేపథ్యంలో ఆయన చివరిగా జన నాయగన్ (జన నాయకుడు) అనే చిత్రం చేస్తున్నాడు. హెచ్ వినోద్ దర్శకత్వంలో ఈ మూవీ రూపొందుతుంది. ఇందులో పూజా హెగ్డే, మమితా బైజు హీరోయిన్లుగా నటిస్తున్నారు. కేవీఎన్ ప్రొడక్షన్స్ పతాకంపై వెంకట్ కే నారాయణ, జగదీష్ పళనిస్వామి, లోహిత్ ఎన్ కే నిర్మిస్తున్నారు. శరవేగంగా మూవీ చిత్రీకరణ జరుగుతుంది.దర్శకుడు వినోద్ ఈ చిత్రాన్ని చాలా కేర్‌ఫుల్‌గా తెరకెక్కిస్తున్నారు.

## ఐపీఎస్ కథ ది 100

'మొగలి రేకులు' ఫేమ్ ఆర్‌కే సాగర్ నటిస్తున్న యాక్షన్ చిత్రం 'ది 100'. రాఘవ్ ఓంకార్ శశిధర్ దర్శకుడు. ఈ చిత్రాన్ని జూలై 11న విడుదల చేస్తున్నట్లు మేకర్స్ తెలిపారు. శనివారం చిత్రంలోని 'హే మేఘాలే' అనే పాటను విడుదల చేశారు. హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీతాన్నందించిన ఈ గీతాన్ని రేవంత్, సాహితి చాగంటి ఆలపించారు. శ్రీహర్ష ఎమ్మానీ రచన చేశారు. ఈ సందర్భంగా ఆర్‌కే సాగర్ మాట్లాడుతూ 'ఈ సినిమాలో నేను ఐపీఎస్ అధికారి విక్రాంత్‌గా కనిపిస్తా.నిజాయితీ, ధైర్యం కలిగిన పోలీస్ ఆఫీసర్‌గా కథగా మెప్పిస్తుంది. యాక్షన్‌తో పాటు కథలోని సామాజిక సందేశం ఆకట్టుకుంటుంది' అన్నారు. విభిన్నమైన కాన్సెప్ట్‌తో రూపొందించిన పోలీస్ కథ ఇదని దర్శకుడు శశిధర్ చెప్పారు. మిషా నారంగ్, ధన్యబాలకృష్ణ, వీవీ గిరిధర్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: హర్షవర్ధన్ రామేశ్వర్, నిర్మాతలు: రమేష్ కరుటూరి, వెంకీ, కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: రాఘవ్ ఓంకార్ శశిధర్.






## ప్రశాంతతను ఆస్వాదించాలి గానీ.. దానితో పోరాడొద్దు ...సమంత ఆసక్తికర కామెంట్స్

ఈ మధ్య సమంత తరచు వార్తలలో నిలుస్తుంది. నాగ చైతన్య నుండి విడిపోయిన తర్వాత దర్శకుడు రాజ్ నిడిమోరుతో సమంత రిలేషన్ షిప్ మెయింటైన్ చేస్తుందని నెట్టింట జోరుగా ప్రచారం జరుగుతుంది. ఇద్దరు కలిసే ఉంటున్నారని, కలిసే తిరుగుతున్నారని, త్వరలో వివాహం కూడా చేసుకోనున్నారనే టాక్ వినిపిస్తుంది. ఈ క్రమంలో రాజ్ సతీమణి శ్యామాలి సోషల్ మీడియాలో ఇంట్రెస్టింగ్ పోస్ట్‌లు పెడుతుంది. రీసెంట్‌గా నమ్మకం ఎంతో ఖరీదైన డబ్బు వంటిది, ఒక్కసారి దానిని పొగొట్టుకుంటే తిరిగి సంపాదించలేం అంటూ కోటేషన్లు షేర్ చేసింది. ఇక తాజాగా సమంత ఓ ఇంట్రెస్టింగ్ పోస్ట్ పెట్టింది. ఎవరి మాటలు పట్టించుకోకుండా నిబ్బరంగా ఉండేందుకు ప్రయత్నించండి. ఎవరేమి చెప్పినా, అది మన ప్రశాంతతను భంగం చేయకూడదు. శాంతిని అనుభవించడానికి నిరంతరం ప్రయత్నించాలి, కానీ దానితో పోరాడకండి.. 'నేను చేయాల్సింది' అనే భావనను 'నేను తప్పకుండా చేయాల్సిందే' అనుకుంటే, అది మనకు మరింత ఒత్తిడి కలిగించవచ్చు. మనసు వేగంతో కాకుండా, నిశ్చలంగా ప్రశాంతతను పొందుతుంది. మనం పెట్టుకునే సరిహద్దులు మన ఆత్మగౌరవానికి ఒక భాగమే, కానీ వాటి ద్వారా ఒత్తిళ్లు గౌరవానికి అవరోధంగా మారకూడదు. మన శక్తిని తీసుకోవడానికి ఎవరూ అర్హులు కాదు అని ఆమె రాసుకొచ్చారు. అకస్మాత్తుగా సమంత ఈ విధమైన తాత్విక ధోరణిలో ఎందుకు మాట్లాడుతుందో అర్థం కావడం లేదు.

# ప్రారంభోత్సవాల్లో ప్రోటోకాల్ రగడ.

ప్రజావాణిలో ఫిర్యాదు...

అధికారుల పై చర్యలు తీసుకోవాలి. ఆకుల సతీష్ బృందం...





**మేడ్చల్,అక్షిత బ్యూరో :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాల్లో ప్రోటోకాల్‌కు తిలోదకాలిస్తున్న ఘటనలు విచారకరం. ప్రజలతో నేరుగా సంబంధమున్న ప్రజాప్రతినిధులను పక్కనబెట్టి, అధికార పార్టీకి చెందిన కొంతమంది నాయకులు అధికారుల సహకారంతో స్వయంగా ప్రారంభోత్సవాలు నిర్వహించడం ప్రజాస్వామ్య వ్యవస్థను దెబ్బతీసే చర్యగా మేము ఖండిస్తున్నాం అని,ప్రజలే ఎన్నుకున్న ప్రజాప్రతినిధులను అవమానించటం, తీవ్రంగా ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా నిజాంపేట్, గాజులు రామారా%శీ% కమిషనర్లు సహా సంబంధిత అధికారులపై విచారణ జరిపి తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు మున్సిపల్ చట్టం ప్రోటోకాల్ ప్రకారం ప్రజాప్రతినిధులుఅధికారులు సమిష్టిగా నిర్వహించే విధంగా స్పష్టమైన ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం.ప్రజాస్వామ్య పద్ధతుల్లో నమ్మకం ఉన్న ప్రతి పౌరుడి ఆవేదన అని, ఈ విధంగా ప్రోటోకాల్ లేకుండా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జులు నాయకుల పనుల ప్రారంభోత్సవాలపై జిల్లా అడిషనల్ కలెక్టర్ కు ఆకుల సతీష్ బృందం తరఫున అధికారికంగా ఫిర్యాదు చేయడమే కాకుండా నిజాంపేట్ మరియు దుండిగల్ కొంపల్లి మరియు జిహెచ్ఎంసి కమిషనర్లకు ప్రోటోకాల్ ప్రకారం పనుల ప్రారంభోత్సవాలు జరిగే లాగా చూడాలని ఉత్తర్వులు ఇవ్వాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమలేశ్వరి,ఈశ్వర్ రెడ్డి, చందు,పీబి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..

# భద్రకాళి దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులకు సన్మానం



**వరంగల్, అక్షిత బ్యూరో:**

భద్రకాళి దేవస్థానం దగ్గర మడేలయ్య దేవాలయంలో నూతనంగా దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులుగా ప్రమాణస్వీకారం చేసిన సభ్యులైన పాలడుగుల ఆంజనేయులు,ఓరుగంటి పూర్ణచందర్ లను రజక సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశం రాష్ట్ర రజక అభివృద్ధి సంస్థ ప్రధాన కార్యదర్శి రావుల సుదర్శన్ అధ్యక్షతన నిర్వహించగా జిల్లా అధ్యక్షులు వారు పెల్లి రవికుమార్ స్థానిక సంఘం బాధ్యులు రావుల శ్రీహరి నాగపురి సంతోష్, రావుల రాజేష్ రావుల రాజు, పసుపునాటి కిషోర్ సభ్యులు ఎదులాపురం విజయ్ శంకర్ చీకటి శ్రీనివాస పాల్గొన్నారు.

# వైద్య కళాశాలలో అవసరాలపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్,అక్షిత బ్యూరో:**

నర్సంపేట వైద్య కళాశాలలో వసతులు సిబ్బంది నియామకం ఇతర అవసరాలపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు.సోమవారం నర్సంపేట మెడికల్ కాలేజీలో కళాశాల పర్యవేక్షకులు, ఫ్యాకల్టీలతో కలెక్టర్ సమావేశమై కళాశాల సమర్థవంతంగా నిర్వహించుటకు కావలసిన సిబ్బంది నియామకం ఇతర అవసరాల గురించి చర్చించి వెంటనే ప్రభుత్వానికి మంజూరు నిమిత్తం ప్రతిపాదనలు పంపుటకు సిద్ధం చేయాలని సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నూతనంగా ఏర్పాటు చేసిన 34 వైద్య కళాశాలలో అవసరాలు, వసతులను కల్పించుటకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు రాష్ట్రస్థాయిలో కమిటీని వేసి ఆయా జిల్లాల మెడికల్ కాలేజీలకు కలెక్టర్లను ఇంచార్జి గా నియమించడం జరిగిందన్నారు. మెడికల్ కళాశాల వైద్యశాల నిర్వహణకు అత్యవసరంగా ఆపరేషన్ థియేటర్కు కావలసిన పరికరాలు ఏర్పాటు చేస్తామని, శస్త్ర చికిత్సలు ప్రారంభించాలన్నారు. మెడికల్ హాస్పిటల్, మెడికల్ కాలేజ్ నిర్వాహనకు అవసరమగు వసతులు, పరికరాలు, సిబ్బంది తదితర అంశాలపై ప్రభుత్వం నిర్దేశించిన ఫార్మాట్లో పూరించి వెంటనే ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాలని, తద్వారా అధికారులు మెడికల్ కాలేజీలో క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరాలను కల్పిస్తారని కలెక్టర్ తెలిపారు ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈఓ రామిరెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు, కళాశాల సూపరింటెండెంట్ డాక్టర్ మోహన్ దాస్, ఫ్యాకల్టీ డాక్టర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బోనాల సందడి

## సిఎంను కలిసి పత్రిక అందించిన మంత్రులు

## 25 నుంచి 29 వరకు ట్యాంక్‌బండ్‌పై చేతివృత్తుల ప్రదర్శన

**హైదరాబాద్, అక్షిత బ్యూరో :**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శ్రీ ఉజ్జయిని మహంకాళి బోనాల ఉత్సవాల ఆహ్వానం అందింది. ఆషాడంలో ఉజ్జయిని మహాకాళి బోనాలకు ప్రత్యేక స్థానం ఉంది. ఈ నెల 25 నుంచి ఆషాడంతో బోనాల సందడి నెలకొననుంది. అయితే తొలి ఆదివారం గోల్కొండ బోనాలతో సందడి నెలకొంటుంది. తరవాత ఉజ్జయిని మహాకాళి బోనాలు, తరవాత లాల్‌దర్వాజ బోనాలు జరుగనున్నాయి. ఈ క్రమంలో ఉజ్జయిన మహంకాళి బోనాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు సిఎం రేవంత్ రెడ్డికి అందచేశారు. ఇదిలావుంటేబోనాల ఉత్సవాల సందర్భంగా హైదరాబాద్‌లో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 'చేతివృత్తులకు చేయూత' పేరిట రాష్ట్ర స్థాయి ప్రదర్శన జరగనుంది. ఈ నెల 25 నుంచి 29 వరకు ఐదు రోజులపాటు బీసీ చేతివృత్తుల కళాకారులు తయారు చేసిన వివిధ వస్తువుల ప్రదర్శన, అమ్మకం నిర్వహించనున్నామని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం సమీపంలో గల ప్రదేశంలో ప్రతిష్ఠాత్మకంగా ఈ ఎగ్జిబిషన్ ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. ఈ ప్రదర్శనలో కుమ్మరులు తయారు చేసిన మట్టి పాత్రలు, గౌడన్నల నీరా స్టాల్, మేదరి వారు తయారు చేసిన వెదురు వస్తువులు, పూసల వారి సామగ్రి, పోచంపల్లి, గద్వాల, నారాయణపేట మొదలైన చేనేత ఉత్పత్తులు, ఇతర బీసీ వర్గాలు తయారు చేసిన కళాకృతులు, అనేక రకాల వస్తువులు అందుబాటులో ఉంటాయని చెప్పారు. ఇవే కాకుండా నోరూరించే తెలంగాణ వంటకాలు, బెస్త సోదరులు వండిన సంప్రదాయ చేపల వంటకాలు, సేంద్రీయ ఉత్పత్తులు, ఇతర భోజన స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నామని మంత్రి పొన్నం వివరించారు. ఈ ప్రదర్శన ప్రతి రోజు ఉదయం 10 గంటల నుంచి రాత్రి 9:30 గంటల వరకు కొనసాగుతుందని తెలిపారు. సందర్శకులకు ప్రవేశం ఉచితమన్న ఆయన.. ఈ ప్రదర్శనకు జంట నగరవాసులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని మంత్రి కోరారు. ఈ ప్రదర్శన తిలకించి చేతివృత్తుల కుటుంబాలకు చేయూత అందించి విజయవంతం చేయాలన్నారు.

# ఎన్‌డిఎలో పట్టు పెంచుకుంటున్న టిడిపి

## టిడిపి పట్టుదలతో గట్టెక్కుతున్న పథకాలు ఎన్టీఆర్‌కు భారతరత్న కోసం ప్రయత్నించే ఛాన్స్

**అమరావతి, అక్షిత బ్యూరో:**

ఈ యేడాది జూన్ 12తో కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకుంది. ఎన్‌డిఎకు ప్రధాన మద్దతుదారు కావడంతో టిడిపికి మళ్లీ కాలం కలసి వచ్చింది. ఇప్పటికే అనేక రకాలుగా మోడీ చంద్రబాబుకు లొంగినట్లుగా ఉన్నారు. లోకేశ్ వెళ్లినా ఢిల్లీలో మంచి ఆదరణ లభిస్తోంది. విశాఖ స్టీల్, విశ్వాఖ రైల్వే జోన్, అమరావతి, పోలవరం, బనకచర్ల...ఇలా ఒక్కో పథకం గట్టెక్కుతోంది. నిధులు రాబడుతున్నారు. చివరకు విశాఖలో అంతర్జాతీయ యోగా నిర్వహిస్తే మోడీ రాక తప్పలేదు. ఇదో రకంగా ఎపికి బాగా కలసి వచ్చిందనే చెప్పాలి. ఇదే క్రమంలో దివంతంగా ఎన్టీఆర్‌కు భారతరత్నను ప్రకటించడం లోనూ చంద్రబాబు కృషి చేయాలన్న డిమాండ్ వస్తోంది. ఇదే సరైన సమయమని, అంటున్నారు. ఎన్టీఆర్‌కు భారతరత్ కోసం ఇప్పుడుమరోమారు టిడిపి గట్టిగా పట్టబట్టే అవకాశం ఉంది. ఎందరికో భారతరత్న వస్తున్నా..ఎన్టీఆర్‌కు దక్కడం లేదు. టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీ రామారావుకు భారతరత్న ఇవ్వాలని టీడీపీ బలంగా కోరుతోంది. ఎన్టీఆర్‌కు భారతరత్న వస్తుందని ఇటీవల ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ఆశాభావం వ్యక్తంచేశారు. ప్రస్తుత ఎన్డీయే ప్రభుత్వంలో టీడీపీ కీలకంగా ఉంది. ఎన్టీఆర్‌కు భారతరత్న సాధించేందుకు టీడీపీ నేతలు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే దళిత్ ఐకన్, బీఎస్పీ వ్యవస్థాపకుడు కాన్షీ రామ్‌కు భారతరత్న ఇవ్వాలన్న డిమాండ్ కూడా ఎప్పటి నుంచో ఉంది. గతంలో చాలాసార్లు బీఎస్పీ అధినేత్రి, యూపీ మాజీ సీఎం మాయావతి ఈ డిమాండ్‌ను కేంద్రం ముందుంచారు. అలాగే సమాజ్‌వాది పార్టీ వ్యవస్థాపకుడు ములాయం సింగ్ యాదవ్, వీర్ సావర్కర్, జ్యోతిరావ్ పూలే, సావిత్రిబాయ్ పూలె, ఒడిశా మాజీ సీఎం బీజూ పట్నాయక్ తదితరులు కూడా భారతరత్న రేసులో ఉన్నారు. ఈసారి దేశ అత్యున్నత పౌరపురస్కారం భారతరత్నను ఎవరికి ప్రకటిస్తారన్న అంశంపై ఆసక్తికర చర్చ మొదలయ్యింది. ఎప్పటిలానే పలువురు రాజకీయ ప్రముఖులకు భారతరత్న ఇవ్వాలన్న డిమాండ్ బలంగా వినిపిస్తోంది. మరికొందరు ప్రముఖుల పేర్లు కూడా భారత రత్న రేసులో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. రిపబ్లిక్ డే వేళ త్వరలోనే భారత రత్న పురస్కారాలని కేంద్ర ప్రభుత్వం ప్రకటించే అవకాశముంది. మరి భారతరత్న పురస్కారం రేసులో ఉన్న ప్రముఖులను పరిశీలిస్తే.. భారత రత్న పురస్కార రేసులో ధివంగత పారిశ్రామికవేత్త రతన్ టాటా, ధివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ముందున్నట్లు ఢిల్లీ వర్గాల సమాచారం. గత ఏడాది అక్టోబర్ మాసంలో రతన్ టాటా కన్నుమూశారు. ముందు నుంచే ఆయనకు భారతరత్న ఇవ్వాలన్న డిమాండ్ ఉంది. మరణానంతం ఈ డిమాండ్ మరింత బలపడింది. రతన్ టాటాకు భారత రత్న ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేస్తూ మహారాష్ట్ర కేబినెట్ తీర్మానం కూడా చేసింది. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గత ఏడాది డిసెంబరు 26న కన్నుమూశారు. ఆయనకు భారత రత్న ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీతో పాటు కొందరు ఎన్డీయే భాగస్వామ్య పార్టీలు కూడా కోరుతున్నాయి. మన్మోహన్ సింగ్‌కు ఢిల్లీలో స్మృతి స్థల్ నిర్మించాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. దీనితో పాటు మన్మోహన్ సింగ్‌కు భారతరత్న ఇస్తే ఆశ్చర్యపోనక్కర్లేదని ఢిల్లీ వర్గాల సమాచారం. కాంగ్రెస్‌తో సుదీర్ఘ అనుబంధం కలిగిన మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీకి 2019లో భారత రత్న ఇచ్చిన మోదీ సర్కారు.. 2024లో మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు ఈ అత్యున్నత పురస్కారాన్ని ప్రకటించడం విశేషం. ఈ సారి మూడు లేదా నాలుగురికి కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించే అవకాశమున్నట్లు తెలుస్తోంది. పంద్రాగస్ట్ నాటికి భారతరత్న పేర్లు ప్రకటిస్తారన్న ప్రచారం ఉంది. కాగా గత ఏడాది (2024) ఐదుగురు ప్రముఖులకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించింది. బీహార్ మాజీ సీఎం కర్పూరీ ఠాకుర్, బీజేపీ అగ్రనేత ఎల్కే అద్వానీ, మాజీ ప్రధానులు పీవీ నరసింహారావు, చౌదరీ చరణ్ సింగ్ వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్‌లకు భారతరత్న ప్రకటించారు. తొలిసారిగా ఒక సంవత్సరంలో ఎక్కువ మందికి భారతరత్న ప్రకటించడం విశేషం. గతంలో 1999లో నలుగురికి భారత రత్న ప్రదానం చేయడమే ఇప్పటి వరకు గరిష్ఠంగా ఉంది. 1954 నుంచి ఇప్పటి వరకు భారత రత్న పురస్కారం జాబితాలో చోటు దక్కించుకున్న వారి సంఖ్య 53కు చేరింది. ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. ఈ క్రమంలో ఎన్టీఆర్‌కు భారతరత్న లభించేలా టిడిపి పట్టుబట్టే అవకాశం లేకపోలేదు. ----------------------



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
మంగళవారం, 24 జూన్ 2025
పేజీలు : 8

## విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి



వార్త 8లో

# హాస్టళ్లను సందర్శించాలి

### మురుగు నీరు నిల్వ ఉండొద్దు
### కలెక్టర్ ఇలా త్రిపాఠి

మండల ప్రత్యేక అధికారులు వారి పరిధిలోని విద్యా సంస్థలు, హాస్టళ్లను నిరంతరం సందర్శిం చాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. పాఠశాలల్లో ఎక్కడ వాన నీరు, మురికి నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఎక్కడైనా నీరునిల్వ ఉంటే జెసిబి ని ఏర్పాటు చేసి నీటిని బయటకు పంపే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.



వార్త 2లో



## ఎస్ఎఫ్ఐ జాతీయ మహాసభకు ప్రతినిధిగా సైదానాయక్

వార్త 8లో



## ఆడపిల్లలు చదువుతుంటే బాల్య వివాహాలు కావు

వార్త 8లో

## కిషన్ రెడ్డికి ఆహ్వానం



**మిర్యాలగూడ, జూన్ 23 అక్షిత ప్రతినిధి :**

పారంపర్య వైద్య మహా సంఘం ప్రథమ వార్షికోత్సవం జూలై 4, 5, 6న యాదగిరిగుట్టలో జరుపుటకు పూర్తిస్థాయి ఏర్పాట్లు చేస్తున్నట్లు సంఘం సభ్యులు తెలిపారు. కార్యక్రమానికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని సోమవారం నాడు సంఘం తరఫున హైదరాబాద్ లో తన కార్యాలయంలో కలిసి ఆహ్వాన పత్రం అందించామన్నారు. కార్యక్రమానికి వస్తానని మంత్రి హామీ ఇచ్చారన్నారు. వనమూలిక వైద్యమును మరింత విస్తరించి ప్రజలకు మంచి వైద్యం అందించడంతో పాటు జీవన విధానంను నేర్పించాలన్నారు.

# ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

### ప్రజావాణికి 156 ఫిర్యాదులు
### కలెక్టర్ విజయేందిర బోయి



వార్త 2లో



## అక్రమ బోర్లపై చర్యలు తీసుకోవాలి..

వార్త 8లో

# హాస్టళ్లను సందర్శించాలి

## మురుగు నీరు నిల్వ ఉండొద్దు

## కలెక్టర్ ఇలా త్రిపాఠి





**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

మండల ప్రత్యేక అధికారులు వారి పరిధిలోని విద్యా సంస్థలు, హాస్టళ్లను నిరంతరం సందర్శిం చాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. పాఠశాలల్లో ఎక్కడ వాన నీరు, మురికి నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఎక్కడైనా నీరునిల్వ ఉంటే జెసిబి ని ఏర్పాటు చేసి నీటిని బయటకు పంపే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమ్మిళిత సమా వేశంలో మాట్లాడుతూ పరిశుభ్రత లోపం కార ణంగా విద్యార్థులు అనారోగ్యానికి గురి కాకుండా చూడాలని, అందువల్ల మండలాల ప్రత్యేక అధికారులు ఎప్పటికప్పుడు వారి మండలంలోని అన్ని పాఠశాలలను తనిఖీ చేయాలని, ముఖ్యంగా పాఠశాల ఆవరణలో ముళ్ళ పొదలు, చెత్తాచెదారం లేకుండా చూడాలని, విద్యార్థులు విష పురుగులు, క్రిమి కీటకాల బారిన పడకుండా చూడాల్సిన బాధ్యత ఉందని , మూసీ పరీవాహక ప్రాంతంలో విష పురుగుల బెడద ఎక్కువగా ఉంటుందని, అందువల్ల అక్కడ ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని అన్నారు. ఎక్కడైనా ప్రభుత్వ భవనాలు వృధాగా కూలిపోయేందుకు సిద్ధంగా ఉన్నట్లయితే గుర్తించి

వాటివల్ల ఎలాంటి ప్రమాదం జరగకుండా కూలగొట్టాలని చెప్పారు. అనంతరం జిల్లా కలెక్టర్ “స్వచ్ఛ సర్వేక్షణ గ్రామీణ- 2025” గోడపత్రికను ఆవిష్కరించారు. స్వచ్ఛ సర్వేక్షన్ పై జిల్లాలోని ప్రజలు అందరికీ అవగాహన కల్పించాలని ,స్వచ్ఛత వైపు ప్రతి ఒక్కరూ పయనించే విధంగా చర్యలు తీసుకోవాలని, ఇందులో భాగంగా పరిశుభ్రత కార్యక్రమాలతోపాటు, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, తదితర అన్ని అంశాల పట్ల అవగాహన కల్పించాలని చెప్పారు . ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులన్నింటిని ఎప్పటికప్పుడు పరిష్క రించాలని, జాప్యం లేకుండా ఫిర్యాదులు పరిష్కరిస్తే లబ్ధిదారులకు మేలు జరుగుతుందని అన్నారు. కాగా ఈ సోమవారం ప్రజావాణిలో మొత్తం 129 దరఖాస్తులు రాగా, అందులో జిల్లా అధికారులకు 57, రెవెన్యూ శాఖకు సంబంధించి 72 దరఖాస్తులు వచ్చాయి. రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్ , డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి ,జెడ్ పీ ఇన్చార్జి సీఈఓ శ్రీనివాస రావు, ఆర్డిఓ వై.అశోక్ రెడ్డి, జిల్లా అధికారులు, ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

# ఎమ్మార్పీఎస్ జెండా అన్ని వర్గాలకు అక్కడ.

**దుబ్బాక అక్షిత ప్రతినిధి.**

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జెండా అన్ని వర్గాలకు అండగా ఉంటుందని సిద్దిపేట జిల్లా ఇన్చార్జి మంద కుమార్ అన్నారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మండల కేంద్రం రాయపోల్ లో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణకు సోమవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా పీడత వర్గాలను ఏకం చేసి అసమానతలు లేని నూతన సమాజాన్ని నిర్మిద్దాంమన్నారు. జులై 7న మాదిగల ఆత్మగౌరవ ప్రతీక అయిన ఎమ్మార్పీఎస్ జెండా ప్రతి గ్రామంలో ఎగురవేయాలని పిలుపునిచ్చారు. విద్య, ఉద్యోగాల్లో వర్గీకరణ ఫలాలు అందుకునే విధంగా ప్రతి మాదిగ విద్యార్థులు నైపుణ్యం తెలుసుకోవాలన్నారు. 78 ఏళ్ల స్వాతంత్ర భారతదేశంలో 30 ఏళ్లుగా సజీవంగా నిలబడి లక్ష్యాన్ని ముద్దాడిన ఏకైక సామాజిక ఉద్యమం ఎమ్మార్పీఎస్ మాత్రమేనని ఈ 30 ఏళ్ల కాలంలో దండోరా జెండా మాదిగల వారికే పరిమితం కాకుండా సమస్త కూడిక అణగారిన వర్గాలకు అండగాగ నిలి చిందన్నారు. దేశంలో 100% సక్సెస్ ఉన్న ఏకైక నాయకుడు మందకృష్ణ మాదిగ అని వారి సారథంలో అన్ని వర్గాల ప్రజలు సంక్షేమం కోసం అసమానతలు లేని నూతన సమాజ నిర్మాణం కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఎమ్మార్పీఎస్ కో ఇన్చార్జ్ ముక్క పల్లి రాజు మాదిగ దుబ్బాక నియోజకవర్గం ఇన్చార్జి మైసా రాములు మాదిగ,రాయపోల్ మండల అధ్యక్షులు అయ్యగల్ల రవి,మండల ప్రధాన కార్యదర్శి మల్లేశం,నర్సింలు,కొన్నింటి రాజు,ఎల్లయ్య, ప్రశాంత్,స్వామి,కోశాధికారి కొన్నింటి రాజు,రాజు గ్రామ అధ్యక్షులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.




# ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

## ప్రజావాణికి 156 ఫిర్యాదులు

## కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి :**

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 156 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావులకు అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గురుకుల పాఠశాలలు,ప్రభుత్వ పాఠశాలలు,హాస్టళ్లు తనిఖీ చేయాలి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య చర్యలు చేపట్టాలి ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమన్వయ సమావేశం లో కలెక్టర్ విధ్య,సీజనల్ వ్యాధులపై సమీక్షించారు. మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీ.డి..ఓ లు ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీ లు, ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలను గురుకుల పాఠశాలలను తనిఖీ లు చేపట్టాలని ఆదేశించారు. ఎటువంటి ఫిర్యాదులు రాకుండా నాణ్యమైన ఆహారం అందించాలని అన్నారు ప్రభుత్వం జారీ చేసిన మెనూ ప్రకారం వారికి భోజనం అందిస్తున్నారా తనిఖీ చేయాలని, , తాజా కూరగాయలు మాత్రమే ఉపయోగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరిసరాల పరిశుభ్రత, వంటశాల, స్టోర్ రూమ్ శుభ్రంగా ఉన్నాయా లేవా అని స్పెషల్ ఆఫీసర్లు తనిఖీ చేయాలని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం మెనూ పాటించాలని అన్నారు.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కంప్యూటర్ ల్యాబ్ లను 50 ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేయడం జరిగిందని, ఎ.ఐ కంప్యూటర్ ల్యాబ్స్ ను విస్తరించేందుకు ప్రత్యేకమైన దృష్టి సారించామని తెలిపారు. ఈ నెల ఆఖరి వరకు సంసిద్ధత లో బాగంగా విద్యార్థులకు తెలుగు, ఇంగ్లీష్ అక్షరమాల, గణిత భావనలు గుణింతాలు, వంటివి నేర్పించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అంగన్వాడి కేంద్రాలలో నాణ్యమైన గుడ్లను మాత్రమే తీసుకోవాలని, చిన్నవి, పాడైపోయినవి తీసుకోరాదని జిల్లా కలెక్టర్ అన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అన్ని చర్యలు తీసుకోవాలి వర్షాకాలం లో దోమ కాటు ద్వారా వచ్చే డెంగ్యూమలేరియా,చికెన్ గున్యా,మెదడు వాపు వ్యాధులు రాకుండా అధికారులు అన్ని జాగ్రత్త లు తీసుకోవాలని,ముఖ్యంగా డెంగ్యూ కేసుల పట్ల అప్రమత్తంగా ఉండాలని,డెంగ్యూ కేసులు రిపోర్ట్ అయితే చికిత్స ప్రోటోకాల్ పాటించాలని అన్నారు డ్రైనేజీలు, ఓపెన్ ప్లాట్లలో చెత్తాచెదారం లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని, డ్రైన్లలో ఎక్కడ నీళ్ళు ఆగకుండా చూడాలని, నీళ్లలో బ్లీచింగ్ పౌడర్ వేయాలని, గత సంవత్సరం జిల్లాలో డెంగ్యూ వ్యాధి పై ఎక్కువ కేసులు నమోదయాయని ఈ సంవత్సరం అలా కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని, దోమలను నివారించేందుకు చర్యలు తీసుకోవాలని, డెంగ్యూ వ్యాధులు, సీజనల్ వ్యాధులు ప్రభలకుండా తగిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ లు, జిల్లా పంచాయతీ అధికారరిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ వెంకట్ రెడ్డి, డి.ఆర్.డి.ఓ. నరసింహులు, మున్సిపల్ కమిషనర్,అర్.డి. ఓ నవీన్ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తుల పరిశీలనకు అధికారులతో కమిటీ ఏర్పాటు

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట,అక్షిత ప్రతినిధి:**

ప్రజావాణి ధరఖాస్తులను పరిష్కరించేటప్పుడు ఖచ్చితమైన సమాధానం ఆర్జిధారాలకితెలియజేయాలనీ అధికారులకి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ పవార్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయం లోని సమావేశ మందిరం లో జరిగిన ప్రజావాణి కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులు కమటి శాఖల వారిగ పరీశిలించి పరిష్కరించాలని, ఈ కమిటిలో జిల్లా అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో డి ఆర్ డి ఎ పిడి, జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా ఆడిటింగ్ అధికార్లతో కలిసి కమిటీ ఏర్పాటు చేసి ప్రతి శాఖ కి సంబందించి ప్రజా వాణి దరఖాస్తులనుపరిష్కరించటంలో నాణ్యత పాటిస్తున్నారా లేదా అని పరిశీలించాలని తెలిపారు. ధరఖాస్తులు ఎప్పటికప్పుడు వేగవంతంగాపరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు.జిల్లా అధికారులు వారి శాఖ పరిధిలోని సిబ్బందితో సమావేశం నిర్వహించి కార్యాలయం లోని అధికారులకి విధుల విభజన గురించి తెలియజేయాలని అన్నారు.ఈ సంవత్సరం శాఖ పరంగా చేయపోయే కార్యాచరణ గత సంవత్సరం కంటే మెరుగ్గా,వేగవంతంగా ఉండేలా చూడాలని తెలిపారు.జిల్లా అధికారులు తమ శాఖ పరిధిలో ఉన్న లోకా యుక్త, మానవ హక్కుల కమిషన్, ఎస్ సి, ఎస్ టి కమిషన్, స్థానిక కోర్ట్ కేసు లకి సంబందించి కౌంటర్ ఫైల్, కేసు క్లోజ్, కోర్ట్ ఆర్డర్ అమలు లాంటివి తప్పనిసరిగా అమలు చేయాలని ప్రతి కార్యాలయంలో ఒక సీనియర్ అధికారిని కోర్ట్ కేసు లను చూసేందుకునియమించుకోవాలని అన్నారు.ప్రజావాణి దరఖాస్తులలో భూ సమస్యల పై 34, ఇరిగేషన్ 6, మున్సిపాలిటీ 2, డి పి ఓ 4, డి డబ్ల్యుఓ4ఇతరశాఖలకుసంబందించినవి49మొత్తం99మొత్తంధరఖాసు లువచ్చాయనివాటినిపరిష్కరించేందుకు సంబందిత అధికారులకి పంపించటం జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో డి ఆర్ డి ఎ పిడి వివి అప్పారావు, డి ఎఫ్ ఓ సతీష్ కుమార్, డి పి ఓ యాదగిరి, ఆడిటింగ్ అధికారి శ్యామ్ సుందర్, వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, డి డబ్ల్యూ ఓ నరసింహారావు,డి ఈ ఓ అశోక్, సి పి ఓ కిషన్, సంక్షేమ అధికారులు దయానంద రాణి, శంకర్, శ్రీనివాస నాయక్, జగదీశ్వర్ రెడ్డి, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# షీ టీం విధుల నిర్వహణ గురించి అవగాహన



**కొముురవెల్లి అక్షత న్యూస్:**

కొముురవెల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీ టీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీ టీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో,షీ టీమ్స్,యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి, మరియు అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మరియు మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుంది, మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం. మహిళల భద్రత మా ముఖ్య బాద్యత.చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు. ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు.డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని మరియు సామాజిక రుగ్మతల గురించి అవగాహన కల్పించిన హుస్నాబాద్ షీటీమ్ బృందం. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సదయ్య, మహిళా కానిస్టేబుళ్లు ప్రశాంతి, స్వప్న, కానిస్టేబుల్ కృష్ణ, స్కూల్ హెడ్మాస్టర్ తిరుపతి రెడ్డి,మరియు ఉపాధ్యాయులు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య,రక్తదానం శిబిరం బాదితుల పాలిట గొప్ప వరం



**వరంగల్, అక్షిత బ్యూరో:**

విద్య శిబిరం తో పాటు రక్తమిచ్చి ప్రాణ పాయస్థితిలో ఉన్న వారి ప్రాణాలు కాపాడగలిగిన రక్తదాతలు నిజమైన ప్రాణ దాతలని 13 వ డివిజన్ కార్పొరేటర్ సురేష్ జోషి అన్నారు.తమ కూతురు జ్ఞాపకార్ధంగా తన పేరు మీద డా, పార్లి ఫౌండేషన్ స్థాపించి ఉచిత వైద్య శిబిరం రక్తదాన శిబిరం సామాజిక కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని తెలిపారు. రక్త దానం తో ఎంతో మంది బాదితుల ప్రశ్నలు కాపాడుతూ వారి సేవా నిరతిని సమాజానికి తెలియజేస్తూ తమ కూతురు ఆశయం కోసం కుటుంభం సేవా కార్క్రమాల్లోనూ కొనసాగడం అభినందనీయం అన్నారు. ఆశ్రయం హైండ హెూప్ సహకారంతో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. రక్త దాతలకు సర్టిఫికేట్లు అందించారు.ఈ కార్యక్రమంలో,రెవరెండ్ జెన్ మనొకరన్,సీనియర్ సిటిజన్ ట్రిబ్యునల్ సభ్యురాలు డా,కే,అనితరెడ్డీ, పాస్టర్ ఆర్ సుభాష్ శ్రీ పప్పు శ్రీనివాస్ బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాంబాబు డాక్టర్ కంకల మల్లేశం డాక్టర్ టి భరత్ కుమార్ డాక్టర్ డాక్టర్ మనోహర్ మాజీ కార్పొరేటర్లు జన్మ ఆహ రోన్ దామెర సర్వేశ్ జన్ను ప్రసన్న,డా, జన్ను పాలీ ఫౌండేషన్ ప్రతినిది జన్ను క్రాంతి మై ఛాయిస్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్లను త్వరగా నిర్మించుకోవాలి..

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్, అక్షిత బ్యూరో:**

ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లను లబ్దిదారులు త్వరగా నిర్మించుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం వెంకటాపూర్, గ్రామంలో, నల్లబెల్లి మండల కేంద్రం లో పర్యటించి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు నిర్మించుకుంటున్న ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. లబ్ధిదారులలతో మాట్లాడి నిర్మాణ సమయంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఇతర వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ ఇందిరమ్మ ఇంటి నిర్మాణం వేగంగా చేసుకుంటే ప్రభుత్వం నుంచి నిధులు వస్తాయని అన్నారు. బేస్మెంట్ వరకు పనులు పూర్తయితే ప్రభుత్వం లబ్ధిదారుల ఖాతాలో లక్ష రూపాయలు జమ చేస్తుందని కలెక్టర్ తెలిపారు. 4 విడతల్లో మొత్తం 5 లక్షల రూపాయలు ప్రభుత్వ సహాయం అందుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో ఎటువంటి సమస్యలు వచ్చిన వెంటనే తెలియజేయాలని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక సమస్య రాకుండా కూపన్ ద్వారా ఇసుక ఉచితంగా సరఫరా చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ఎటువంటి ఇబ్బందులు రావద్దని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం నల్లబెల్లి మండల కేంద్రంలోని బిసి వసతి గృహాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. హాస్టల్ లో ఏర్పాటుచేసిన ఫిర్యాదుల పెట్టె ను తెరిచి ఫిర్యాదులను పరిశీలించారు విద్యార్థులతో నేరుగా కలెక్టర్ మాట్లాడి మెనూ ప్రకారం భోజనం అందుతున్నదా అడిగి తెలుసుకున్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ జెడ్పి సీఈఓ రామి రెడ్డి, జిల్లా ఎస్సి సంక్షేమ అధికారి భాగ్యలక్ష్మి, తహసీల్దార్, హౌసింగ్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# నట్టేట ముంచి చిట్టీల వ్యాపారి పరారు







## 70 మంది సభ్యుల రూ.4 కోట్లతో ఉడాయింపు

## పోలీసు స్టేషన్ చేరిన బాధితులు

**మిర్యాలగూడ, జూన్ 23 అక్షిత ప్రతినిధి :**

నమ్మించి అదును చూసి నమ్మిన వారిని నట్టేట ముంచి కోట్ల రూపాయలు కొల్లగొట్టి రాత్రికి రాత్రే కుటుంబంతో సహా ఇంటికి తాళం వేసి పరారైన ఓ ప్రైవేటు చిట్టీల వ్యాపారి సంఘటన మిర్యాలగూడలో సోమవారం జరిగింది. దీంతో బాధితులు సోమవారం టూ టౌన్ పోలీస్ స్టేషన్ కు చేరారు, ఫిర్యాదు చేశారు.నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని శాంతినగర్ కు చెందిన కటకం సైదిరెడ్డి గత 15 ఏళ్లకు పైగా చిట్టిల వ్యాపారం సాగిస్తున్నాడు. స్థానికులతో మంచి సంబంధాలు ఏర్పాటు చేసుకొని చిట్టిల వ్యాపారం మొదలుపెట్టాడు. 70 మందికి పైగా సభ్యులను ఏర్పాటు చేసుకొని రెండు లక్షల నుంచి 10 లక్షల వరకు చిట్టీలు నడుపుతూ కొంతకాలంగా సక్రమంగా చెల్లింపులు చేస్తూ వస్తున్నాడు. గత కొద్ది నెలలుగా చిట్టీలు పాడిన సభ్యులకు డబ్బులు చెల్లించక కాలయాపన చేశాడు. ఇంటికి వెళ్లిన లేకపోవడం సెల్ ఫోన్ స్విచ్ ఆఫ్ రావడంతో అనుమానం వచ్చిన బాధితులు పోలీసులను ఆశ్రయించారు. ఇది తెలిసిన చిట్టీల వ్యాపారి కటకం సైదిరెడ్డి రాత్రికి రాత్రే ఇంటికి తాళం వేసి కుటుంబంతో సహా ఉడాయించాడు. మొత్తం మీద 70 మంది సభ్యుల నుండి మూడు కోట్లకు పైగా వసూలుచేసి పరారైనట్లు తెలుస్తుంది. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు చిట్టీల వ్యాపారి సైదిరెడ్డి వేటలో ఉన్నారు.

# కార్పొరేటర్ హమీద్ పటేల్ కి జన్మ దిన శుభాకాంక్షల వెల్లువ...



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ జన్మదిన వేడుకలు ఆయన అభిమానులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ఇతర పార్టీల నేతల మధ్య ఘనంగా నిర్వహించడం జరిగింది. ఉదయం నుండి రాత్రి వరకూ సందర్శకుల తాకిడితో ఆయన నివాసం కోలాహలంగా మారిపోయింది. వివిధ పార్టీల నేతలు, ప్రముఖులు హమీద్ పటేల్ కి జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు. పాత్రికేయులు, ప్రజా సంఘాల నేతలు, పుర ప్రముఖులు హమీద్ పటేల్ నిండు నూరేళ్ళ వర్ధిల్లాలి అని ఆకాంక్షించారు. ఆయనకు శాలువా తో, పూల మాలలు, పుష్పగుచ్ఛాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు . ఈ కార్యక్రమంలో రవిసాగర్, జర్నలిస్ట్ లు విజయ్ కుమార్, మారుతీ చౌదరి, శివ, బండి రామకృష్ణ గౌడ్ లు పాల్గొని హమీద్ పటేల్ కి శాలువా లతో సత్కరించి కేక్ కట్ చేసి జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు.

# గ్రామ కార్యదర్శి బదిలీపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం పువ్వాడ ఉదయం నగర్ కాలనీ గ్రామ కార్యదర్శి బదిలీ అంశంపై సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ సందర్భంగా వీర నారీమణుల ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం గ్రామ కార్యదర్శిగా వ్యవహరిస్తున్న వ్యక్తి గ్రామంలో అనేక కబ్జాలకు పాల్పడటం గ్రామసభలు నిర్వహించకపోవడం పంచాయతీ నిధులను దుర్వినియోగపర్చటం లంచాలు మరగడం దొంగ పట్టాలు జారీ చేయడం దొంగ ధ్రువపత్రాల ద్వారా కరెంటు మీటర్లకు ఇంటి నెంబర్లను సృష్టించడం చేశాడని వినతి పత్రంలో ఆరోపించారు.గతంలో అనేక ఫిర్యాదులు చేసినప్పటికీ అధికారులు పట్టించుకోలేదని గ్రామ కార్యదర్శి బదిలీ చేయమని ఆర్డర్లు ఉన్నప్పటికీ బదిలీ చేయకపోవడం గురించి వివరంగా వినతి పత్రంలో ప్రస్తావించారు. ఇటీవల బదిలీ అయిన జిల్లా కలెక్టర్ ముజమిల్ ఖాన్ గ్రామ కార్యదర్శి పై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో బదిలీ చేయాలని ఆదేశించిన విషయాన్ని వినతి పత్రంలో పేర్కొన్నారు. గతంలోనే ఈ గ్రామ కార్యదర్శిని ఈ ఆరోపణ క్రమంలో ఇక్కడి నుండి బదిలీ చేసిన తిరిగి ఇక్కడికే పోస్టింగ్ తెచ్చుకున్న విషయాన్ని తెలిపారు. ఖమ్మం నగరం మమత కాలేజీ సమీపంలోని రామచంద్రయ్య నగర్ లో గుడిసెలు వేసుకొని నివసిస్తున్న నిరుపేదల ఇళ్లకు ఇంటి నెంబర్లు కేటాయించడంతోపాటు కరెంటు మీటర్లు పెట్టాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా పంచాయతీ అధికారి కీ ఈ విషయంపై ప్రశ్నిస్తూ వెంటనే ఈ అంశాన్ని పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించిన బృందంలో వీరనారీ మణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు బానోతు బద్రు నాయక్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజాసంఘాల నాయకులు పగిడిపల్లి నాగేశ్వరరావు నాయకులు సరోజిని త్రివేణి రామన్న రేణుక యాకేష్ సంజీవరావు అఖిల్ తదితరులు ఉన్నారు.



# ఆగిపోయే శ్వాసకు రక్తదానంతో ఊపిరి పోద్దాం

## -అంకుర హాస్పిటల్స్ సీఈఓ డా. ఉన్నం కృష్ణ ప్రసాద్, అంకుర హాస్పిటల్స్ మెడికల్ డైరెక్టర్ డా. సిహెచ్ రాకేష్

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**



రక్తదానం చేసి ఆగిపోయే శ్వాసకు ఊపిరి పోద్దామని ప్రాణాన్ని నిలబెట్టే రక్త దానం కన్నా గొప్పది మరొకటి లేదని అంకుర హాస్పిటల్ సీఈవో డా. కృష్ణ ప్రసాద్ ఉన్నం అంకుర హాస్పిటల్స్ ఖమ్మం డైరెక్టర్ డాక్టర్ సిహెచ్ రాకేష్ అన్నారు. సోమవారం ఖమ్మం లోని అంకుర హాస్పిటల్స్ లో హైదరాబాదులోని ఆయు ఫౌండేషన్ ఖమ్మంలోని విజయ శ్రీ బ్లడ్ బ్యాంకు సౌజన్యంతో ఖమ్మంలో అంకుర హాస్పిటల్స్ లో మెగా రక్తదాన వైద్య శిబిరం నిర్వహించారు. ఆయు పౌండేషన్ ఆధ్వర్యంలో అంకుర హాస్పిటల్స్ లో జరిగిన ఈ కార్యక్రమానికి యువత భారీ సంఖ్యలో స్పందించి తమ సేవాభావాన్ని చాటుకుని రక్తదానం చేశారు. అంకుర హాస్పిటల్ సీఈవో కృష్ణ ప్రసాద్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ సిహెచ్ రాకేష్ మాట్లాడుతూ రక్తదానం పుణ్య కర్మ ప్రతి చుక్కకు ప్రాణం పోసే శక్తి ఉందని వారు తెలిపారు. అంకుర హాస్పిటల్స్ లో అత్యధిక వైద్య సేవలతో పాటు సేవా భావంతో కూడిన రక్తదాన శిబిరం లాంటి విలువైన సేవ కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. జీవితంలో ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి రక్తం అవసరం ఉన్నవారిని ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు కృషి చేయాలన్నారు.సోమవారం ఆయు పౌండేషన్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఖమ్మం అంకుర హాస్పిటల్స్ నిర్వహించిన రక్తదాన శిబిరానికి యువత నుండి మంచి స్పందన లభించింది. పలు ప్రాంతాలకు చెందిన యువత స్వచ్ఛందంగా రక్తదాన శిబిరంలో పాల్గొని రక్త దానం చేశారు. అంకుర హాస్పిటల్స్ నిర్వహించే ప్రతి ప్రజా ప్రయోజన కార్యక్రమంలో తాము భాగస్వాములమై కలిసి పనిచేస్తామని యువత తెలిపారు.ఈ కార్యక్రమంలో అంకుర హాస్పిటల్స్ వైద్యులు డాక్టర్ జోత్స్న డాక్టర్ సింధు డాక్టర్ అపర్ణ డాక్టర్ కల్పన డాక్టర్ జాకీర్ డాక్టర్ కోటేశ్వరరావు డాక్టర్ శ్వేత అంకుర హాస్పిటల్స్ మేనేజర్ కందిమళ్ల రామారావు నాగండ్ల అన్వేష్ యువం పౌండేషన్ ప్రధాన కార్యదర్శి కుక్కల రాజా యువం పౌండేషన్ బాధ్యులు మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ జెండా - ప్రతి పేదవాడికి అండ

## అర్హులైన పేదవారికి ఐదు లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

## నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్



**నర్సంపేట అక్షిత ప్రతినిధి :**

నెక్కొండ పట్టణంలోని బీసీ కాలనీలో మహమ్మద్ షహనా అబ్దుల్ రహీం, అప్నా బజార్ లోని పెండ్యాల లక్ష్మీరాజు, రాజీవ్ నగర్ లోని దుంద్ర మంగా, గుంటూరు బుజ్జి లకు ప్రతి పేదవాడికి ప్రజా ప్రభుత్వం అండ నిలుస్తూ 5లక్షల రూపాయలతో కట్టిస్తున్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం భూమి పూజ చేసిన నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పేదవారి సొంత ఇంటి నిర్మాణం కలను నిజం చేస్తూ 5 లక్షల రూపాయలతో అర్హులకు ఇందిరమ్మ ఇండ్లను తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిందని,చాలా సంవత్సరాల నుంచి ఇండ్లు లేని వారు సొంత ఇల్లు కట్టుకోవడం కోసం ఎదురుచూస్తూ ఉన్నారని,అలాంటి వారి ఆకాంక్షను తీరుస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందన్నారు. పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనమల రేవంత్ రెడ్డి , నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి. సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి దశలో ముందుకు పోతున్నదని, రాబోవు రోజుల్లో కాంగ్రెస్ పార్టీ నీ ప్రజలు ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో,నెక్కొండ గ్రామపంచాయతీ ఈవో సదానందం, శ్రీ రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, శ్రీఆంజనేయస్వామి దేవాలయం చైర్మన్ బెజ్జంకి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు కుసుమ చేన్నకేశవులు, కొల్లి వెంకట సుబ్బారెడ్డి, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పోలిశెట్టి భాను ప్రకాష్, ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, రామారపు శిరీష రాము, గంధం సుజాత రాజు, మార్కెట్ డైరెక్టర్ బొమ్మెరబోయిన రమేష్ యాదవ్, మాజీ ఎంపీటీసీ ఈదునూరి ప్రభాకర్, మహమ్మద్ అన్వర్, కక్కెర్ల నాగయ్య, నేతుల సారంగపాణి యాదవ్ , నెక్కొండ పట్టణ మైనార్టీ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ పాషా, కీర్తి వెంకటేశ్వర్లు, వద్దూరి కుమారస్వామి, ఎండి అబ్దుల్ రహీం, తదితరులు పాల్గొన్నారు.

# శరత్ సిటీ క్యాపిటల్ మాల్ లో తమ ఎలక్ట్రిక్ ఎస్ యు వి మోడళ్లను ప్రదర్శిస్తోన్న విన్‌ఫాస్ట్

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**




హైదరాబాద్ లో శరత్ సిటీ క్యాపిటల్ మాల్ లో ఇటీవల తాము విడుదల చేసిన విద్యుత్ వాహనాలను విన్‌ఫాస్ట్ సంస్థ ప్రదరిస్తోంది. భారతదేశంలోని 11 రాష్ట్రాల లోని ప్రధాన నగారాల్లోని ప్రముఖ షాపింగ్ మాల్స్‌లో తమ ప్రీమియం ఎలక్ట్రిక్ ఎస్ యు వి విఎఫ్ 7 మరియు విఎఫ్ 6లను ప్రదర్శిస్తోన్నట్లు వెల్లడించిన విన్‌ఫాస్ట్ అందులో భాగంగా హైదరాబాద్ లో వీటిని ప్రదర్శిస్తున్నామని వెల్లడించింది.భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పోలో వీటిని విడుదల చేసిన తర్వాత బహిరంగంగా వీటిని ప్రదర్శించడం ఇదే తొలిసారి. ఈ సందర్భంగా విన్‌ఫాస్ట్ ఆసియా సీఈఓ శ్రీ ఫామ్ సాన్ చౌ మాట్లాడుతూ "భారత్ మొబిలిటీ ఎక్స్‌పో వద్ద సానుకూల స్పందన అందుకున్న తర్వాత, విఎఫ్ 7 మరియు విఎఫ్ 6 లను భారతీయ వినియోగదారులకు దగ్గరగా తీసుకురావాలనే లక్ష్యంలో భాగంగా వీటిని ఈ మాల్ లో ప్రదర్శిస్తున్నాము. ఈవీ ప్రేమికులు మా ఎలక్ట్రిక్ ఎస్ యు వి ల ను ప్రత్యక్షంగా తిలకించేందుకు ఇది అవకాశాన్ని అందిస్తుంది అని అన్నారు.




# సుప్రజ ప్రవీణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు..

## రక్తదాన శిభిరం ఏర్పాటు..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:**

ప్రముఖ వ్యాపారవేత్త, సంఘసేవకులు, రాజకీయ నాయకులు తుడి ప్రవీణ్ జన్మదిన వేడుకలు సోమవారం రోజు చందానగర్ లోని క్రిస్టల్ గార్డెన్ లో ఘనంగా నిర్వహించారు.అయన జన్మదిన వేడుకల సందర్భంగా రక్త దాన శిభిరం నిర్వహించి, దాతలకు సర్టిఫికెట్లు అందజేశారు. శేరిలింగంపల్లి, నియోజకవర్గం మసీద్ బండ కు చెందిన బి ఆర్. ఎస్ గ్రేటర్ హైదరాబాద్ మాజీ యూత్ వైస్ ప్రెసిడెంట్ మారబోయిన రవి యాదవ్ ఆధ్వర్యంలో సుప్రజ ప్రవీణ్ ను మర్యాదపూర్వంగా కలిసి శాలువాతో సత్కరించి పులగుచ్ఛ%శీ% అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రవి యాదవ్ మాట్లాడుతూ ప్రవీణ్ అంటే ఒక పేరు కాదు ఒక వ్యవస్థ అని అతను చేసిన ఎన్ని మంచి పనుల గురించి మనము ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదనీ, అలాంటి మంచి వ్యక్తి,నాకు స్నేహితునిగా, రాజకీయ గురువుగా ఉంటూ ముందుకు నడిపే వ్యక్తి అని తెలిపాడు. ఇలాంటి పుట్టినరోజులు ఇంకెన్నో జరుపుకోవాలని, సంపూర్ణ ఆయురారోగ్యాలతో, నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కే. ఎన్. రాములు, శ్రీకాంత్ యాదవ్, గడ్డం శ్రీను, సాయి నందన్ ముదిరాజ్, వెంకట్ రెడ్డి, మహేష్, స్వామినాథ, సురేష్, కొండకల శ్రీనివాస్, స్వామి ముదిరాజ్, శివాజీ, కృష్ణ, శ్రీనివాస్, ప్రవీణ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు. బీసీ సంఘం ఆధ్వర్యంలో....శేరిలింగంపల్లి శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు మెదక్ పార్లమెంట్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్, రఘునందన్ రెడ్డి, మిరియాల రాఘవ రావు, ఏం.నర్సింగ్ రావు, అశోక్ గౌడ్, మాజీ కార్పొరేటర్ సాయిబాబా, లక్మి నారాయణ గౌడ్, రాజన్, దొంతి చిన్న, శ్రవణ్, బీసీ సంఘం నేతలు సాయన్న, అడ్వకెట్ రమేష్ యాదవ్, కృష్ణ, నర్సింలు ముదిరాజ్,



నారాయణ, నర్సింగ్ ముదిరాజ్, రోజా కలిదిండి, గోపరాజు శ్రీనివాస్ రావు, దీప్తి రాజు, బాబు మోహన్ మల్లేష్, జనార్ధన్ గౌడ్, పర్నంది శ్రీకాంత్, రమేష్, సుభాష్ లు పాల్గొని శు భాకాంక్షలు తెలిపారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులను గెలిపిస్తేనే గ్రామాలు ఆదర్శంగా అభివృద్ధి చెందుతాయి

## సిపిఎం గెలుపు కోసం పార్టీ శ్రేణులు పనిచేయాలి

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు నాగయ్య

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో గెలిస్తేనే గ్రామాలు ఆదర్శవంతంగా అభివృద్ధిలో ముందుకు పోతాయని గెలుపే లక్ష్యంగా సిపిఎం శ్రేణులు కృషి చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి.నాగయ్య పిలుపునిచ్చారు. స్థానిక ఎం.జి ఫంక్షన్ హాల్ లో సిపిఎం మండల రాజకీయ శిక్షణ తరగతులు రెండో రోజు ఉత్సాహపూరితంగా జరిగాయి.రాజకీయ శిక్షణా తరగతులకు ముఖ్య వక్తగా హాజరై మాట్లాడుతూ గ్రామస్థాయిలో ప్రజలకు ఏ సమస్య వచ్చినా ముందుండి నిస్వార్ధంగా పనిచేసే సిపిఎం అభ్యర్థులను ప్రజలు ఆదరించి స్థానిక సంస్థల ఎన్నికల్లో రామన్నపేట మండలంలో అధిక గ్రామాల్లో గెలిపించి విజయ డంకా మోగించాలన్నారు. నిత్యం ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహిస్తూ ప్రభుత్వం ఆవలంబించే ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టి పోరాటం చేస్తుందన్నారు. "ఊర్లో పెళ్ళికి కుక్కల హడావిడి" అన్నచందంగా ఐదు సంవత్సరాల పాటు పట్టణాల్లో, ఇతర వ్యాపార వ్యాపకాల్లో ఉండి ఎన్నికల రాగానే డబ్బులు,మద్యం వెదజల్లుతూ గ్రామ ప్రజలను మాయ చేసేందుకు ప్రయత్నిస్తున్నారనిఅన్నారు.అలాంటివారిని గెలిపిస్తే కాంట్రాక్టులు, కమిషన్లతో గ్రామాన్ని దోచుకు తింటారు. ప్రజల పక్షాన ప్రశ్నించే ప్రజా నాయకులను కమ్యూనిస్టులను ఆదరించాలని పిలుపునిచ్చారు. సిపిఎం కార్యకర్తలు గ్రామాల్లో స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో సత్తాచాటెందుకు క్షేత్రస్థాయిలో పనిచేయాలని అన్నారు.రామన్నపేట మండలంలో ప్రజా సమస్యలు పరిష్కరించాలి సిపిఎం జిల్లా కార్యదర్శి వరకు సభ్యుడు జల్లల పెంటయ్యమండలంలో అర్హులైన పేదలందరికీ రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య అన్నారు.రామన్నపేట మండలంలో గత కాలం నుండి అనేక సమస్యలు పేరుకుపోయాయని వాటి పరిష్కారంకోసం ప్రభుత్వం చొరవ చూపాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకలుగా మార్చి నూతన భవనం నిర్మించాలని, దశాబ్దాలుగా పూర్తి కానీ ధర్మారెడ్డి పల్లి, పిలాయిపల్లి కాల్వలు పూర్తి కాక రైతాంగం ఇబ్బంది పడుతుంది.గ్రామాల్లోకి లింకు రోడ్లు దెబ్బతిని ప్రయాణాలు నరక కూపాలుగా మారాయని అన్నారు. గ్రామాలకు ఆర్టీసీ బస్సులు నడవకపోవడంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు కావున వెంటనే నడపాలని అన్నారు. మండల వ్యాపిత సమస్యలు పరిష్కరించాకుంటే రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ది చెపుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటి సభ్యులు వనం ఉపేందర్, బల్గురి అంజయ్య,మండల కార్యదర్శివర్గ సభ్యులు కూరెళ్ళ నర్సింహా చారి, బోయిని ఆనంద్, కందుల హనుమంతు,కల్లూరి నగేష్, జంపాల అండాలు,మండల కమిటీ సభ్యులు గన్నేబోయిన విజయభాస్కర్, గొరిగే సోములు, బావండ్లపల్లి బాలరాజు, నాగటి ఉపేందర్,ఎండీ రషీద్,బోడిగే రజిత,వేముల సైదులు, మేడి గణేష్, ఆవనగంటి నగేష్,శాఖ కార్యదర్శులు మునికుంట్ల లెనిన్, అంబటి మల్లారెడ్డి, గోగు లింగస్వామి, పులి బిక్షం, తాళ్లపల్లి జితేందర్, శానాగొండ వెంకటేశ్వర్లు, గుండాల ప్రసాద్,కొమ్ము అంజమ్మ, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గంటెపాక శివ కుమార్, యువజన సంఘం నాయకులు మెట్టు శ్రవణ్ కుమార్, శానగొండ వెంకటేశ్వర్లు, పుట్టల ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.






# స్థానిక సంస్థల ఎన్నికల నిర్వాహణ పై ఎందుకింత ఆలస్యం

## బిఆర్ఎస్ పార్టీ నాందార్ పూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు మాసాని వెంకటయ్య

**అక్షిత ప్రతినిధి**



స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఎందుకింత జాప్యం వహిస్తుందో అర్థం కావడం లేదని బిఆర్ ఎస్ పార్టీ నాందార్ పూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు మాసాని వెంకటయ్య కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గ్రామాల్లో సర్పంచ్ లు, ఎంపిటీసి, జడ్పీటీసీ ల పదవీకాలం ముగిసి ఏడాదిన్నర కాలం గడుస్తున్నా,నూతన సర్పంచ్ లు ఎంపిటీసి, జడ్పీటీసీ లకోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించడం లేదని, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వాహణ పై అధికార కాంగ్రెస్ పార్టీ నేతలు పొంతనలేని ప్రకటనలు చేస్తూ, ప్రజలను అయోమయంలోకి నెట్టేస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారనీ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల పై మంత్రులు తలోమాట మాట్లాడుతున్నారనీ, పిసిసి ప్రసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ఇచ్చిన ప్రకటనను చూస్తుంటే ఇంతట్లో స్థానిక సంస్థల ఎన్నికలు లేనట్లే అనిపిస్తుందని అసహనం వ్యక్తం చేశారు.దేశప్రగతిలో గ్రామాలే పట్టుగొమ్మలు కాబట్టి గ్రామాల్లో సర్పంచ్ లు లేకపోడం బాధాకరం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా స్థానిక సంస్థల ఎన్నికల పై దృష్టి పెట్టి, గ్రామాల అభివృద్ధికి సహకరించాలని డిమాండ్ చేశారు.స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ లో అలసత్వం వహిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోర్టులు ప్రశ్నిస్తున్నా కూడా కోర్టు తీర్పును రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించడం లేదని,కోర్టు తీర్పును ధిక్కరించడం ప్రభుత్వానికి సరికాదని అన్నారు. వెంబడే స్థానిక సంస్థల ఎన్నికల పై ప్రకటన విడుదల చేయాలని కోరారు.

# నిరుపేద మృతుని కుటుంబానికి 10000 ఆర్థిక సహాయం అందజేసిన కందిమల్ల గోపాల్ రెడ్డి

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

మండలంలోని నీర్నెముల గ్రామానికి చెందిన నోముల రవి వర్మ ( యాదయ్య) అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కందిమల్ల యువసేన వ్యవస్థాపకులు కందిమల్ల గోపాల్ రెడ్డి మృతదేహాన్ని సందర్శించి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. మృతుని కుటుంబానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి ఆదుకుంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో చల్లా సత్య ప్రకాష్, ముత్యాల సాయిలు, నోముల నరసింహ, నోముల యాదగిరి, సత్యనారాయణ, నోముల ప్రవీణ్, నోముల విష్ణు, ముత్యాల శివ,నోముల స్వామి, ముత్యాల శివకుమార్, , చిప్పలపల్లి సత్తయ్య పాల్గొన్నారు.



# భైరాన్ పల్లి పోరాట స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు

## సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్

**చేర్యాల/ మద్దూరు, అక్షిత ప్రతినిధి:**



బైరాన్ పల్లి అమరవీరుల పోరాట స్ఫూర్తితో పీడిత ప్రజల పక్షాన ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి కామ్రేడ్ మంద పవన్ అన్నారు. సోమవారం సిపిఐ మద్దూరు మండల 8వ మహాసభకు మండల కార్యదర్శి జంగిలి యాదగిరి అధ్యక్షతన వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా కార్యదర్శి మంద పవన్ హాజరై మాట్లాడుతూ.. మద్దూరు ప్రాంతం ఉద్యమాలకు ఊపిరి పోసిందని, భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం నిజాం రజాకార్లకు వ్యతిరేకంగా వీరభైరాన్ పల్లిలో 108 మంది ప్రాణ త్యాగం చేసి ఈ ప్రాంతాన్ని విముక్తి కల్పించారని అన్నారు. 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించిన సిపిఐ ప్రజా సమస్యల పరిష్కారానికి, బడుగు, బలహీన వర్గాలు, పీడిత ప్రజల పక్షాన నిరంతరం పోరాడే పార్టీ సిపిఐ మాత్రమేనని అన్నారు. బిజెపి ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను పిట్టల్లా కాల్చి చంపుతూ ఆదివాసుల హక్కుల కోసం పీడిత ప్రజల కోసం పోరాడే నక్సల్స్ పై ఉక్కు పాదం మోపి ఈ దేశ సర్వబౌమత్వాన్ని సర్వనాశనం చేస్తుందని, మోదీ అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని దిశానిర్దేశం చేశారు. 27న హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో జరిగే సిపిఐ సిద్దిపేట జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, కుడిక్యాల బాల్ మోహన్, రామగళ్ల నరేష్, నంగి కనకయ్య, మిట్టపల్లి సుధాకర్, కరుణాకర్, రాజు, పోశవ్వ, యాదవ, బింగి పోషయ్య, బూరుగు సత్తయ్య, స్వామిదాసు, చింటూ, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి అర్హతతో డ్రోన్ శిక్షణ

## -గ్రామీణ ప్రాంత యువతులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి

## -మహిళా ప్రాంగణాధికారిణి వేల్పుల విజేత




**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ప్రస్తుత సమాజంలో డ్రోన్ శిక్షణకు ఉన్న డిమాండ్ ను దృష్టిలో పెట్టుకుని స్థానిక మహిళల కోరిక మేరకు పదవ తరగతి అర్హతతోనే డ్రోన్ శిక్షణ ను మహిళా ప్రాంగణంలో ఇస్తున్నామని జిల్లా మహిళా ప్రాంగణాధికారిణి వేల్పుల విజేత ఒక ప్రకటనలో తెలియ చేసినారు. రాబోయే పంట కాలాన్ని దృష్టిలో పెట్టుకొని పొలంలో విత్తనాలు వేయుటకు పురుగుమందులు పిచికారి చేయుటకు నేటి ఆధునిక సమాజంలో డ్రోన్ పరికరాలను విరివిగా వినూత్నంగా ఉపయోగిస్తున్న సంగతి మనందరికీ విధితమే కావున పదో తరగతి చదువుకున్న మహిళలు ఇట్టి డ్రోన్ శిక్షణకు ను ఉపయోగించుకొని రాబోయే కాలంలో వ్యవసాయ ఉద్యానవన తదితర శాఖలలో ఉద్యోగ అవకాశాలు పొందేందుకు అవకాశాలు విరివిగా ఉన్నాయని వాటిని వినియోగించుకోవాలని తెలియజేశారు. గ్రామీణ / పట్టణ ప్రాంత డ్వాక్రా గ్రూపులలో ఉన్న మహిళలు ఇట్టి శిక్షణను తీసుకుంటే వారికి శిక్షణ ను అందించి డ్రోన్ పరికరాన్ని కూడా సబ్సిడీలో అందిస్తామని తెలియజేశారు. కావున ఆసక్తి ఉన్న పదవ తరగతి పూర్తి చేసిన మహిళలందరూ స్థానిక మహిళా ప్రాంగణం టేకులపల్లి నందు జూన్ 24 నుండి జూన్ 28 వరకు తమ దరఖాస్తులు అందించాలని తెలియజేసినారు. ఏమైనా సందేహాలు ఉంటే 7660022512 నెంబర్ లో సంప్రదించాలని కోరినారు.

# బీసీ స్టడీ సర్కిల్లో సివిల్స్ ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం

## -జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని డిగ్రీ పాసైన అభ్యర్థులకు సివిల్ సర్వీస్ లాంగ్ టర్మ్ (ప్రిలిమ్స్ మెయిన్స్) పరీక్ష 2026 కోసం జూలై 12 న నిర్వహించే ఆన్ లైన్ స్క్రీనింగ్ టెస్ట్ ద్వారా ఉచిత శిక్షణకు ఎంపిక చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ తెలియజేశారు. కోచింగ్ తరగతులు జూలై 25 నుండి వచ్చే సంవత్సరం ఏప్రిల్ 30 వరకు టీజీబీసిఇఎస్డీటీసీ (టిజి బిసి స్టడీ సర్కిల్) లక్ష్మీనగర్ కాలనీ సైదాబాద్ హైదరాబాద్ 500059 లో నిర్వహించబడుతుంది. 150 మంది అభ్యర్థులకు కోచింగ్ ఇవ్వడం జరుగుతుంది. వీరిలో 100 మంది ప్రతిభావంతులైన విద్యార్థులను జూలై 12న నిర్వహించే ఆన్ లైన్ స్కీనింగ్ టెస్ట్ ద్వారా ఎంపిక చేయడం జరుగుతుంది. మరో 50 మంది అభ్యర్థులను గతంలో సివిల్ సర్వీసెస్ (ప్రిలిమ్స్) పరీక్షలో ఉత్తీర్ణులైన వారిని ఎంపిక చేయడం జరుగుతుంది. వీరు సంబంధిత పత్రాలతో నేరుగా టీజీబీఇఎస్డిటిసి (టీజీ బీసీ స్టడీ సర్కిల్) రోడ్ నంబర్ 8 లక్ష్మీనగర్ కాలనీ సైదాబాద్ హైదరాబాద్-500059లో జూన్ 16 నుంచి జూలై 8 లోగా దరఖాస్తు సమర్పించిన వారిని ఎంపిక చేయబడుతుంది. ప్రవేశం పొందిన అభ్యర్థులకు లాడ్జింగ్ బోర్డింగ్ రవాణా ప్రయోజనం కోసం నెలకు రూ.5000 సైఫండ్ రూ.5000 బుక్ ఫండ్ ఒక్కసారి మాత్రమే అందించబడుతుంది. గ్రంథాలయ సదుపాయం కల్పించడం జరుగుతుంది. 100 మంది ప్రతిభావంతులైన విద్యార్థుల ఎంపికకు సంబంధించి జూన్ 16 నుంచి జూలై 8 డబ్ల్యు డబ్ల్యు డబ్ల్యు. టీజీబీసీ స్టడీ సర్కిల్ సీజీజీ జీవోవీ ఇన్ లో అప్ లోడ్ చేయాలి. ఇతర వివరాలకు 9573859598,9441931359 నంబరును లేదా టిజిబిసి స్టడీ సర్కిల్ ఖమ్మం ఎన్టీఆర్ సర్కిల్ బైపాస్ రోడ్ ఖమ్మంలోని బిసి స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీలతను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కోరారు.




# కల్లుగీత కార్మికునికి తీవ్ర గాయాలు

చేర్యాల, అక్షిత ప్రతినిధి: చేర్యాల మండలంలోని పెద్దరాజుపేట గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు కొయ్యడ చంద్రం గౌడ్ సోమవారం తన కల్లు గీత వృత్తిలో భాగంగా తాటి చెట్టు ఎక్కి దిగుతుండగా ప్రమాద వశాత్తూ మొకు జారి కింద పడడం తో శరీరం పై తీవ్ర గాయాలు ఐనవి, స్థానికంగా ఉన్న గీత కార్మికులు వెంటనే చికిత్స కోసం అతనిని చేర్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా, ప్రథమ చికిత్స చేసిన డాక్టర్ అభిషేక్ చారి మెరుగైన వైద్యం కోసం సిద్దిపేటకు తరలించారు. ఈ సందర్భంగా కల్లుగీత కార్మిక సంఘం సిద్దిపేట జిల్లా కార్యదర్శి బండ కింది అరుణ్ కుమార్ మాట్లాడుతూ కల్లు గీత పని తప్ప ఇంకా ఎలాంటి ఆధారం లేని చంద్రం గౌడ్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్నీ విధాలుగా అదుకొవాలని, గీత కార్మికుల ప్రమాదాలను అరికట్టాలంటే, ప్రభుత్వం వెంటనే సేఫ్టీ కిట్ లను పంపిణి చేయాలని సంబధిత ఆబ్కారీ శాఖ అధికారులను కోరారు.



# విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ త్రిపాఠికి వినతిపత్రం

**మిర్యాలగూడ, జూన్ 23 అక్షిత ప్రతినిధి :**

ముఖ్యంగా ఆమ్ ఆద్మీ పార్టీ డిమాండ్లు ప్రైవేటు పాఠశాలల ఫీజులపై, ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత, ఉపాధ్యాయుల నియామకాలపై అదే విధంగా ఆర్టిఇ యాక్ట్ ప్రకారం ,ప్రైవేటు పాఠశాలల్లో 25 శాతం పేద విద్యార్థులను చేర్చుకొని వారికి ఉచిత విద్యను కల్పించాలని, పార్టీ తరఫున కలెక్టర్ ఇలా త్రిపాఠికి వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు డాక్టర్ అన్సారీ, జిల్లా అధ్యక్షులు మహమ్మద్ కుతుబొద్దీన్, యూసఫ్, అశోక్, రవీందర్ పాల్గొన్నారు.

# ఆడపిల్లలు చదువుతుంటే బాల్య వివాహాలు కావు

### ఐసిడిఎస్ పిఓ రేఖల మమత

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

బాలికలు నిరంతరాయంగా చదువుతుంటే బాల్య వివాహాలు కావు అని ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత అన్నారు. సోమవారం మిర్యాలగూడ పట్టణ పరిధిలోని తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాల, జూనియర్ కాలేజీలో బాలల చట్టాలపై, సమస్యలపై బాల్యవివాహాలపై ఫోక్సో చట్టం పర్సనల్ హైజినిక్ న్యూట్రిషన్, బాలల హక్కులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పిఓ మమత మాట్లాడుతు బాల్యవివాహాలు జరగడానికి ముఖ్య కారణం పేదరికం కాదు



పిల్లలకు చదువు పట్ల ఆసక్తి లేకపోవడమన్నారు. పిల్లలు ఎప్పుడైతే చదువుపై శ్రద్ధ చూపుతూ ముందుకు వెళ్ళిపోతారో బాల్యవివాహం కాదన్నారు. అలాగే పిల్లలు చరవానికి ఎక్కువగా ఆకర్షితులవుతున్నారు దానికి దూరంగా ఉండాలని స్కూల్ డ్రాప్ ఔట్ కాకుండా ఉండాలని అలాగే బాలికలకు సేఫ్ టచ్ అన్ సేఫ్ టచ్ గురించి వివరించారు. ఎవరైనా ఇబ్బంది పెట్టినట్లయితే భయపడకుండా కుటుంబసభ్యులకు లేదా టీచర్స్ తెలియచేయాలని వివరించారు. కార్యక్రమంలో పరిరక్షణ విభాగం లీగల్ ఆఫీసర్ యం వేంకట సింహ , స్కూల్ అసిస్టెంట్ స్రవంతి, మిర్యాలగూడ కే.నాగమణి, సూపర్వైజర్, మహిళా శిశు సంక్షేమ శాఖ, ప్రమీల , హెల్త్, సూపర్ వైజర్, టిజిఎంఆర్ఎస్జేసీ ప్రిన్సిపాల్ అరుణకుమారి, స్టాఫ్ నర్స్ కోటేశ్వరి, స్టాఫ్ ఏఎన్ఎం యం.శాంత అంగన్వాడీ టీచర్స్ నర్మద సువర్ణ పిల్లలు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ జాతీయ మహాసభకు ప్రతినిధిగా సైదానాయక్

**మిర్యాలగూడ, జూన్ 23 అక్షిత ప్రతినిధి :**

ఎస్ఎఫ్ఐ 18వ జాతీయ మహాసభలకు వీరారెడ్డి జ్ఞాపికగా స్వాతంత్ర ప్రజాస్వామ్యం సోషలిజం లక్ష్యాలతో కూడిన ఎస్ఎఫ్ఐ జెండాను రాగిరెడ్డి వీరారెడ్డి కుటుంబ సభ్యులతో మిర్యాలగూడ మాజీ మున్సిపల్ చైర్మన్ డబ్బికారి మల్లేష్ మహాసభ ప్రతినిధిగా ఎన్నికైన సైదానాయక్ కు సోమవారం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ 18వ జాతీయ మహాసభలు కేరళ రాష్ట్రం కొచ్చికోడ్ నగరంలో ఈనెల 27 నుండి 30 వరకు నిర్వహిస్తున్న మహాసభకు ప్రతినిధిగా మిర్యాలగూడ డివిజన్ కార్యదర్శి కుర్ర సైదానాయక్ ఎంపికయారు. మహాసభలకు ప్రతినిధిగా హాజరవుతున్న సైదానాయక్ కు మిర్యాలగూడ ప్రాంతవాసి అమరజీవి రాగిరెడ్డి వీరారెడ్డి జ్ఞాపికను పంపించడం జరిగిందన్నారు. ఎస్ఎఫ్ఐ విద్యార్థి ఉద్యమాల కొరకు గల్లి నుంచి ఢిల్లీ దాకా చర్చించి భవిష్యత్తు కార్య చరణ రూపొందించడానికి ఉపయోగపడుతుందన్నారు. ఎస్ఎఫ్ఐ అధ్యయనం పోరాటం లక్ష్యాలతో స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజం ఆశయం కొరకు 1970 నుండి నాటి వరకు విద్యారంగ సమస్యల పట్ల రాజులేని పోరాటం చేస్తుందన్నారు దేశంలో అందరికీ విద్య ఉచితంగా అందిం చాలని పేద ప్రజల విద్యార్థుల ముందుండి పోరాడుతుంద న్నారు అందరికీ శాస్త్రీయ విద్యా విధానం అందాలని కోరుతుందన్నారు ఈ మహాసభలు విజయవంతం కావాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు రవి నాయక్, ప్రజా సంఘ నాయకులు సీతారాములు ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు జగన్ గిరిజన సంఘం నాయకులు పాపానాయక్ వేములపల్లి మండల కార్యదర్శి సంపత్ పాల్గొన్నారు.

# అక్రమ బోర్ల పై చర్యలు తీసుకోవాలి..

### నీటి వ్యాపారం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల డిమాండ్ ..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

మియా పూర్ డివిజన్ పరిధిలోనీ మక్త మహబూబ్ పేట్ లో అక్రమంగా నడుస్తున్న నీటి బోర్ల పై చర్యలు తీసుకోవాలనీ గ్రామస్తులు శేరిలింగంపల్లి ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేశారు. 'మక్తా గ్రామంలో కొంతమంది పెత్త%శీ% దారులు అక్రమంగా బోర్లు వేసి ట్యాంకర్ల ద్వారా నీటిని అమ్ముకుంటున్నారనీ, ట్యాంకర్ల ద్దార నీళ్లు అమ్మడం ద్వారా గ్రామంలోనీ ఇండ్లల్లో ఉన్న బోర్లు ఎండి పోయి నీటికి చాలా ఇబ్బందులు కలుగుతున్నాయని తెలిపారు. గ్రామంలో గతంలో కొందరు అక్రమంగా వేల ఫీట్ల లోతులో బోర్లు వేసి నీటి వ్యాపారం చేయడం వల్ల, తమ ఇండ్లలో బోర్లు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సత్యనారాయణ ఎన్ క్లేవ్ లో ఓ ఇంటీ గేటు ముందు బోరు వేసి, ఇంటీ వెనుకవైపు సంపు కట్టి దాంట్లో నీటిని నింపి అక్కడి నుండి ట్యాంకర్ల ద్వారా నీటి వ్యాపారం చేస్తున్నారని పేర్కొన్నారు. గ్రామం లో కూడా ఓ వ్యక్తి ఇలా చేయడం వల్ల కూడా తమ ఇండ్లలో బోర్లు ఎండి పోయి తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. అక్రమ నీటి వ్యాపారం చేయడం వలన గ్రామ ప్రజలకు నీటి కష్టాలకు గురిఅవుతున్నారు. నీటి ట్యాంకరులను నిలిపివేసి వారి బోర్లను తీయించగలరనీ కోరారు. ట్యాంకర్లను నిలిపి వేసి, తమ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని మక్తా లో తక్షణంమే అక్రమ నీటి వ్యాపారుల పై కఠిన చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని కోరారు. ఈ విషయం పై గతం లో ఎన్ని సార్లు పిర్యాదులు చేసిన అధికారులు పట్టించుకోలేరని ఆగ్రహం వ్యక్త%శీ% చేశారు. ఇప్పుడు కూడా చర్యలు తీసుకోకపోతే ఉన్నతాదికారుల దృష్టికి తీసుకు పోయి, స్థానిక అధికారుల పై పిర్యాదు చేస్తామని అన్నారు. లేని యెడల ఎమ్మార్వో కార్యాలయం ముందు ఆందోళన చేస్తామని గ్రామస్తులు హెచ్చరించారు.

# రైతులకు అండగా నిలిచిన కునూరు సాయికుమార్ గౌడ్

### స్వంత నిధులతో 30 విద్యుత్ స్తంభాలు

### రైతులకు మానవతా దృక్పథం తో సహకారం అందించారు

### గ్రామంలోని పలువురు రైతులు సాయి కుమార్ గౌడ్ ని అభినందించారు

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

రామన్నపేట మండలం బోగారం గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ నాయకులు కునూరు సాయికుమార్ గౌడ్ రైతులకు అండగా నిలిచారు తన సొంత నిధులతో సుమారుగా 30 విద్యుత్ స్తంభాలు రైతులకు ఇవ్వడం జరిగింది. ఇంకా గ్రామంలోని రైతులకు ఎవరికైనా అవసరం ఉంటే ముందుండి ఇప్పిస్తానని భరోసా ఇచ్చారు పలువురు రైతులు సాయికుమార్ గౌడ్ ని అభినందించారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సీనియర్ కాంగ్రెస్ నాయకులు గంపల రామచంద్ర రెడ్డి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు మధ్యపురి ఐలయ్య, గోగు సత్తయ్య యాదవ్ (జి ఎస్) ,గోగు లింగయ్య,నేరటి రమేష్, కునూరు రాజు, జెల్లా గోపాల్, కునూరు అశోక్, గోగు మహేష్, కట్ట పద్మారెడ్డి, గుంత కండ్ల నవీన్ రెడ్డి, బైకాని నరేష్, గోగు రమేష్, బద్దుల రాజు, చింతల వెంకటేష్, కట్ట సత్తిరెడ్డి, కట్ట పాండురెడ్డి,కట్టా అశోక్ రెడ్డి, బైకానిగోపాల్, మారం భూపాల్ రెడ్డి, మెట్టు మధు, రత్నం నరసింహ, గోగు నవీన్, చేపూరి శంకరయ్య, తదితర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

